సంపుటం 12 సంచిక 182

రిజిష్టర్ నం. 48 స్థాపితం 1925

గోలకొండపత్రిక

10-7-1959 హైదరాబాద్ శుక్రవారం

సంపాదకుడు: ఎస్. పురోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

ఆస్ట్రేలియా పర్యటనకై నెహ్రూ ఆహ్వానం

కాన్‌బెరా, జులై 9

ఆస్ట్రేలియా ప్రధాని రాబర్ట్ మెంజీస్ నేడిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ తాను భారత ప్రధాని నెహ్రూను ఆస్ట్రేలియా పర్యటనకు ఆహ్వానించానని చెప్పాడు. మెంజీస్ తన పదివారాల ప్రపంచ పర్యటన ముగించుకొని నేడిక్కడికి చేరారు. తాను నెహ్రూతో మాట్లాడి చాలా విలువైన వ్యవహారాలు తెలుసుకున్నానని ఇటీవలి టిబెట్ సంఘటనలను గూర్చి నెహ్రూ చాలా వివరాలు చెప్పారనీ వైనాలో యీనాడేమి జరుగుతున్నదో కళ్ళకు కట్టినట్లు వివరించారనీ మెంజీస్ అన్నాడు.

కొత్త ఇండోనీషియా మంత్రివర్గం

జకార్తా, జులై 9: జావే ప్రధానిగా ఇండోనీషియా అధ్యక్షుడు డా॥ సుకర్నో యీ రాత్రి కొత్త మంత్రి వర్గాన్ని ప్రకటించాడు.

వైదొలగుతున్న ప్రధాని జువాండా ప్రథమ మంత్రిగా, సైనికాధిపతి లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్ హారిస్ నసుద్దీన్ రక్షణ మంత్రిగా ఏర్పాటయ్యారు. సుప్రీం కమాండరుగా కూడా సుకర్నో యే వ్యవహరించే యీ మంత్రివర్గంలో పది మంది ఉన్నారు. కమ్యూనిస్టులెవ్వరూ లేరు. మంత్రులందరూ ప్రమాణాల స్వీకారాల ముందు తమ రాజకీయ పక్షాల సభ్యత్వాల్ని వదులుకోవాలనీ వీరి క్రింద డిప్యూటీ మంత్రులు పని చేస్తారనీ సుకర్నో ప్రకటించాడు.

కమ్యూనిస్టుప్రభుత్వస్వయంకృతాపరాధఫలం కేరళ ఉద్యమం

కాంగ్రెసును నిందలపాలు చేయడానికి వేస్తున్న ఎత్తుగడలఖండన

అన్నిరాష్ట్రకమిటీలకు కాంగ్రెసు సర్క్యులర్

న్యూఢిల్లీ, జూలై 9

కేరళలో ఉద్యమంసందర్భంలో కాంగ్రెస్‌పై కావిస్తున్న విమర్శలన్నిటికీ జవాబుగా నేడు కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ సాదిఖలీ ఒక సర్క్యులర్‌ను పి.సి.సి లన్నింటికీ పంపుతూ కేరళఉద్యమం ఒక్కక్షణంలోగాని ఒక్కఅంశానికి సంబంధించిగాని ఉత్పన్నమైనదికాదనీ ఇన్నాళ్లూ కేరళప్రభుత్వం పనిచేసిన విధానాన్నిబట్టి కేరళప్రజల్లో కల్పించిన అనుమానాల్ని బట్టి ఉత్పన్నమయిన ప్రజాఉద్యమమేననీ విపులపరిచారు. కేరళప్రభుత్వపు స్వయం కృతాపరాధ ఫలితమే కేరళఉద్యమమని యీసర్క్యులర్ అభిప్రాయం ఇస్తున్నది,

కేరళ ఉద్యమం కాంగ్రెసు వారు తయారుచేసిన ఉద్యమం కాదు కాంగ్రెసుమ కేరళ ఉద్యమంనుండి వైదొలగుడని కమ్యూనిస్టులు కోరడంలో కొంత అంతరార్థం ఉంది- అప్పుడు ఉద్యమానికి మతస్వరూపం, పాకిస్తాన్ అంటగట్టి ఇష్టం వచ్చినరీతిని ఉద్యమాన్ని అణచవచ్చునని వారు భావిస్తున్నారుఅని సర్క్యులర్‌లో తెలుపబడింది.

కమ్యూనిస్టులు మరోపద్ధతి ప్రారంభించారు. స్థానిక కాంగ్రెసు వారులు ఏ ప్రజాఉద్యమంలో నయినా పాల్గొంటే అదికూడదనిచెప్పండని కేంద్రాన్ని అభ్యర్థించడం. దాని వలన లాభం జరుగకపోతే కేంద్రం మీదనే నిందమోపి యితర రాష్ట్రాలలో కూడా అలజడిని పోత్సహించడం"అని సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

కేంద్ర నాయకత్వం ఎల్లప్పుడూ కేరళపట్ల సానుభూతిప్రదంగానే ఉందనెహ్రూ కేరళకు ఎంత సాయపడాలనుకొన్నా తన పర్యటన అనంతరం ఇక జనరల్ ఎన్నికలు జరిపించడంతప్ప వేరే గత్యంతరం లేదన్న నిర్ణయానికి రావాల్సి వచ్చిందని వివరించబడింది.

కేరళ సమస్యా పరిష్కారానికి అనువైన ప్రజాస్వామ్య పద్ధతి ఎన్నికలు జరిపించడమే అని తీర్మానించిన కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు పికెటింగును నిరసించినట్లు సాదిఖలీ అన్నారు- ఈ మాత్రం పికెటింగును కూడా జరుపడానికి కాంగ్రెసువారు మరీఆటంకంపెడితే కేరళ ప్రజల ఉద్రేకం మరింత ప్రమాదకరమైన దాన్లుతొక్కే పరిస్థితి ఏర్పడగలదేమోనన్న అనుమానం పార్లమెంటరీబోర్డుకు కలిగిందని సాదిఖలీ ప్రస్తావించారు.

కేరళ మంత్రివర్గం రాజీనామాను కోరుతూ కాంగ్రెసు ఒకే ఒక్క కాంగ్రెసేతర ప్రభుత్వంపట్ల అసహనాన్ని వ్యక్తపరిచిందన్న విమర్శకు జవాబిస్తూ ఆయన ఒక్క కాంగ్రెసే ఉద్యమం జరుపుతున్నట్లయితే ఆరోపణకు అర్థం ఉండేదన్నారు. కాంగ్రెసు మతశక్తులతో చేతులు కలిపిందన్న ఆరోపణను కూడా యీ సర్క్యులర్‌లో సాదిఖలీ ఖండించారు మునుపటిస్థితి ఎలా ఉన్నా యీనాడు మాత్రం కేరళలో ఉన్నంత మతేతర భావం ఎన్నడూ లేదు. మతాలమాటే మరచి ప్రజలంతా ప్రభుత్వాన్ని ఎదిరిస్తున్నారు అని కూడా ఆయన అన్నారు.

ఆగిపోయిన గుండెను మర్దిస్తే తిరిగి ప్రాణం!

లండన్, జులై 9

ఇరవై రెండు సంవత్సరాల ఒక యువతి ఒక మగ పిల్లవానిని కన్న విమ్మట మూడు గంటలకు ఆమె గుండె ఆగిపోయింది. నాల్గు నిముషాల్లో ఆమె రొమ్మును చీల్చి గుండె కాయను మూడుసార్లు మర్దించిన తరువాత తిరిగి ఆమె బతికింది! నెత్తు రెక్కించి, మంచు గడ్డలతో చల్లబరిచిన తరువాత 48 గంటలకు ఆమెస్పృహలోకి వచ్చింది; మాట్లాడ గలిగింది; మరో 14 దినాలకు స్వయంగానే నడిచింది.

ఒక బ్రిటిష్ మెడికల్ జర్నల్ యీ సంఘటనను ప్రచురించింది.

కొత్త పేస్కేళ్లవల్ల తీవ్ర వ్యత్యాసాలు

సర్దుబాటు చేసిఅందరికీ లాభం చేకూర్చాలని చీఫ్‌సెక్రటరీకి మెమోరాండం

హైదరాబాదు, జులై 9

ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కొత్త పేస్కేల్సులో కొన్ని పర్దుబాట్లను కోరుతూ కొత్తస్కేల్సు ద్వారా చాలామందికిఅసమానముగాను కొందరికి గుర్తింపజాలనంతగాను మాత్రమే లాభం చేకూరిందని పేర్కొంటూ నేడొక మెమోరాండం రాష్ట్ర ఎన్.జి.ఓ.లకు చెందిన ఐదువందల ప్రతినిధులు చీఫ్ సెక్రటరీ శ్రీ ఎ. పి. పాయ్‌కు అందజేశారు.

ప్యూన్లు. అటెండర్లు మున్నగు తక్కువ జీతాలవారికి చాల తక్కువ లాభం చేకూరిందనీ [రు.2నుండిరు.6 వరకే] ఎక్కువ జీతాలవారికి కొన్నిచోట్ల నెలకు రు.50 వరకూ కూడా లాభం చిందనీ మెమోరాండంలో పేర్కొనబడింది.

తెలంగాణాలోని 18 వేల మంది టీచర్లకు ఏమీ లాభం కలుగలేదని మెమోరాండంలో వివరించ బడింది.

నగరంలో పదిసంవత్సరాలసర్వీసుగల అటెండరుకు రు.2 ఎక్కువలభిస్తే సెక్రటేరియట్‌లో అదే సర్వీసుగల సూపరింటెండెంటుకు రు. 50 వరకు జీతం పెరిగిందనికొన్ని నిదర్శనాలు చూపబడ్డాయి. గ్రామాల్లో పదేళ్ళ సర్వీసున్న ప్యూనుకు రు. 4 జీతంలో పెరిగితే అదే సర్వీసున్న కానిస్టేబుల్‌కు రు 74 పెరిగిందట.

నెలకు రు. 180 వరకూ జీతంవచ్చే వారందరికీ ఇంటి అద్దె అలవెన్సు ఇవ్వాలనీ, టైపిస్టులకు అలవెన్సు ఇవ్వాలనీ, పాతస్కేలులో ఉండదలిచిన వారికి వెయిటేజ్ ఇవ్వాలనీ, రు. 48 జీతం పొందేవారికి కరవుభృతి 50 నుండి రు. 84 కు పెంచాలనీ మెమోరాండం ద్వారా అభ్యర్థించబడింది.

మెమోరాండంలోని కోర్కెలన్నీ ప్రభుత్వం చెల్లించినప్పటికీ 4 న్నరకోట్ల కన్న ఎక్కువ కాదని కూడా పేర్కొనబడింది.

జరిగే మంజూరీలు సరిగా ఖర్చవుతున్నవా

పనులు ప్రజోపయోగకరంగా నిర్వహించడంలో శ్రద్ధవహించాలని ఆర్థికమంత్రి ఉద్బోధ

[స్వ-వి]

గుంటూరు, జులై 9

"మనం ఆసుపత్రులకు, వైద్యకళాశాలలకు కడుతున్న భవనాలనుచూచి సంతోషపడి లాభంలేదు. సామాన్య మానవునికిఎంతవరకు ఉచితంగా వైద్యసహాయంగలుగుతున్నదన్న దేశంలోచించవలసిన సమస్య. అత్యధిక సంఖ్యాకులకు ఉచితంగా వైద్యసహాయం లభ్యమయిననాడు మనం సంతోషపడదాం అంతేకాదు అలాంటిది లభ్యమయిననాడే మనకృషి సార్థకము అయినట్లు లెక్క"అని ఆంధ్రప్రదేశు ఆర్థికశాఖామాత్యులు శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి భవనావరణలో జరిగినసభలో మాట్లాడుతూ అన్నారు ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించి 12 లక్షల ఖర్చుతో నిర్మించిన బాట్ పేషంటు బ్లాకును తెరుస్తున్న సందర్భంలో ఈసభ ఏర్పాటయినది. శ్రీ కె-వి- నరసింగరావు ఆంధ్రప్రదేశు విద్యుచ్ఛక్తి శాఖామంత్రి ఈ బ్లాకును తెరిచారు.

సభాప్రారంభంలో మేజరు కె.ఎన్ రావు- డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్. మంత్రులకు స్వాగతవచనాలు పలుకుతూ ఆంధ్రప్రదేశ్ ఏర్పడక పూర్వం మనకు రెండు వైద్యకళాశాలలుమాత్రమేగలవనీ కానిఈనాడు మనకు 7 కళాశాలలు గలవనీ, త్వరలో నే వరంగల్‌లో ఒకకళాశాల ఏర్పడనున్నదనీ, ఈవరంగల్ కళాశాలవలన తెలంగాణాప్రాంతానికి డాక్టర్ల కొరత కొంతవరకు తీరగలదని అన్నారు, కాని రాష్ట్రం మొత్తంమీద చూచుకొంటే ఎన్ని వైద్యకళాశాలలు నెలకొల్ప బడుతున్నా- డాక్టర్ల కొరత ఉండనేఉన్నదనీ, ఆలోటును కొంతవరకైనా తీర్చటానికి గుంటూరు విశాఖపట్నం వైద్య కళాశాలలలోని సీట్లసంఖ్య 125వరకు పెంచబడినదనీ మేజరు కె. ఎన్ రావు అన్నారు త్వరలోనే దంత వైద్య కళాశాలగూడా ఒకటి ఏర్పడనున్నదని ఆయన తెలియజేశారు.

అనంతరంప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు ఆస్పత్రికి సంబంధించిన నివేదికను అందజేస్తూ వివిధ బ్లాకులను, పరిపాలనా విభాగాన్ని నర్సుల వసతి గృహాలను నిర్మించటానికి ప్రభుత్వం వారు రు. 50 లక్షలు మంజూరుచేశారనీ, ఈభవనాల నిమిత్తం రు.8లక్షలు విలువచేయునట్టి 8 1/2ఎకరాలభూమి కొనబడటం జరిగిందనీ, మంజూరయిన రు. 50 లక్షలతో ఆస్పత్రిదే రు 89 లక్షలు ఖర్చుపెట్టబడిన నీ తెలియజేశారు.

ఈ ఆస్పత్రి భవనాలు అన్నీ పూర్తిఅయిననాడు, మొత్తం 800 మంచాలు వేయబడుతవి,

శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చాదావు రు 100 కోట్లు అనేక పథకాల అమలుకై మంజూరు చేసిందనీ, ప్రస్తుతం ఎంత డబ్బు ఖర్చయినా తామేమీ కలతచెందమనీ, వెనుకటికీ ఇప్పటికీ ఆర్థికశాఖ దృక్పథంలో మార్పు వచ్చిందనీ, మంజూరైన డబ్బు సక్రమంగా ఖర్చు అయ్యేటట్లు చూడాలనీ అంతేగాక పనులు సకాలంలో పూర్తి కావటం గూడా జరగాలనీ అన్నారు.

ఒక్కొక్క ఫిర్కాకుకనీసం రెండేసి ఆస్పత్రులయినా ఏర్పడాలనికూడ ఆయన అన్నారు.

ఇంజనీరింగు కళాశాల విషయం ముచ్చటిస్తూ ప్రజలు సుమారు 10 లక్షల రూపాయలనయినా వసూలు

[వాలుగవపేజీ చూడుడు]

నేటినుండి ప్లాట్‌ఫారం టికెట్ వెల 10 న.పై.

న్యూఢిల్లీ, జులై 9

ప్లాట్‌ఫారం టికెట్ల ఖరీదు 6 నయాపైసల నుండి 10 నయాపైసలకు పెంచడానికి రైల్వేబోర్డు నిర్ణయించింది- ఈ నిర్ణయం జులై 10వ తేదీ శుక్రవారం నుండి [అంటే జులై 9 అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత] అమల్లోకి తేబడింది, 1955 మార్చి 31 వరకూ కూడా ప్లాటుఫారం టికెట్లు 2 ఆణాలకు అమ్మేవారు.

విశ్రాంతికై సిమ్లాకు ప్రధాని నెహ్రూ రాక

సిమ్లా, జులై 9

సిమ్లాలో 10 రోజులుండే నిమిత్తం నేటి ఉదయం యిక్కడికి వచ్చిన ప్రధాని నెహ్రూకు ఘనమైన స్వాగతమివ్వబడింది.

సిమ్లా నుండి మషోబ్రాకు వెళ్ళే ఆరుమైళ్ళరోడ్డు పొడుగునా వేలాది ప్రజలుచేరి జయజయ ధ్వానాలు చేశారు.

1954తరువాత నెహ్రూ సిమ్లాకు రావడం యిదే ప్రథమం కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతిఇందిరా గాంధీ, ఆమె యిద్దరు కుమారులు కూడ ఆ తరువాత కల్కానుండి అక్కడికి వెళ్ళారు.

కేరళ కమ్యూనిస్టులు హత్యాకాండలకు దిగుతున్నారు

నాల్గుచోట్ల కొట్లాటలలో నలుగురు మరణించారని శ్రీ ఛాకో ప్రకటన

విమోచన యాత్రలు ప్రారంభం

త్రివేండ్రం, జులై 9

కేరళ ఉద్యమం నేడు మరింత దృఢపరుపబడి అన్నిప్రభుత్వ కార్యాలయాలముందునా పికెటింగులు ప్రారంభం కావడమేకాక ఇప్పటికే కాల్పులుజరిగిన ప్రదేశాలనుండి మృతులసంఖ్యను తెలియబరిచే జ్యోతులను తీసుకొని విమోచన యాత్రలు ప్రారంభింపబడ్డాయి. నేడు జరిగిన అరెస్టులతో కలుపుకొని యిప్పటికి జూన్ 12 నుండి ద్యమంమూలాన జరిగిన అరెసులసంఖ్య 45 వేలకు చేరింది.

తమకు బలమున్న ప్రదేశాల్లో కమ్యూనిస్టులు వీధుల్లో కొట్లాటలకు దిగుతున్నారని అసెంబ్లీ ప్రతి పక్ష నాయకుడు శ్రీ ఛాకో ఒక ప్రకటనచేశారు.

క్విలన్ వద్ద కల్లాడ, కొట్టాయంవద్ద మల్లాపల్లె నేదుమంగాడ్ అనుచోట్ల జరిగిన కొట్లాటల సంఘటనలను శ్రీ ఛాకో వివరించారు-సోమవారంనాడు కల్లాడవద్ద కమ్యూనిస్టులు భల్లురిని చంపి వరదల్లో ఉన్న నదిలో పారేశారని మూడుశవాల్ని పోలీసులుపైకి తీశారని ఆయన ఉదాహరించాడు. ప్రజలు మొత్తుకున్నా పోలీసులు రక్షణకల్పించడంలేదని ఆయన ఆరోపించారు. మల్లాపల్లిలో నిన్న 14 గురికి కత్తిపోట్లు తగిలాయి, ఒకరు చనిపోయారు, ఇంతేకాక లూటీలు కూడా కమ్యూనిస్టులు జరిపారని శ్రీ ఛాకో వివరించారు. నేదుమంగాడ్‌లో నేడు ఒకనిని కమ్యూనిస్టులు పొడువగా ఆతని పరిస్థితి ప్రమాదంగా ఉందిట. ఈకొట్లాటల్లో కమ్యూనిస్టు లెవ్వరూ గాయపడకపోడమే ప్రజలు శాంతి యుతంగా ఉన్నారనడానికి నిదర్శనమనీ ఈ హత్యాకాండలకు కూడా బెదరక శాంతియుతంగానే సభ్యత్వాన్ని సాగించాలనీ శ్రీ ఛాకో విజ్ఞప్తి చేశారు.

నేడు అనేక చోట్ల ఉద్ధృతంగా పికెటింగ్ సాగింది-పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం- కె- ఎల్. జినచంద్రన్, ఎం-ఎల్-ఏ శ్రీ కె-ఆర్-నారాయణన్‌లు అరెస్టయిన వారిలో ఉన్నారు క్విలన్‌లో రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వలంటీర్లపై పోలీసులు నేడు లాఠీఛార్జి జరుపగా 13 గురు గాయపడ్డారట.

విమోచన యాత్ర ప్రారంభం

అంశామలినుండి కాలుప్పులో మృతుల సంఖ్యను తెలుపుతూ 7 జ్యోతులతో ఈవేళవిమోచనయాత్ర ప్రారంభమయింది. ఈ యాత్రాదళం 150 మైళ్ల దూరానగల రాజధాని త్రివేండ్రానికి జులై 15 న చేరుతుంది పుల్లువె, కూచివేలి, చెరియతుర నుండి కూడా నేడే యిలాంటి విమోచన యాత్రాదళాలు త్రివేండ్రంలో కలుస్తాయి. వీరు "మృతుల తరపున" కమ్యూనిస్టు మంత్రివర్గ బర్తరఫ్‌ను కోరుతూ గవర్నరుకు మెమోరాండం సమర్పిస్తారు.

విమోచన సమర సమితి నాయకుడు శ్రీ మన్నాథ్ పద్మనాభన్ నేడు జ్యోతులు వెలిగించి మృతులభార్యలకు, తల్లులకుఅందజేశారు. వారు ఆజ్యోతులను మృతుల సమాధుల నుండి తెచ్చి యాత్రాదళం వారికి ఇచ్చారు అంతకు మునుపు మృతులసమాధులపై శ్రీ పద్మనాభన్ పుష్పాంజలి ఉంచారు. అంతకుపూర్వం అంకమలీ బజారులో జరిగిన బహిరంగసభలో విమోచనోద్యమ లక్ష్యాన్ని ఉద్ఘాటిస్తూ శ్రీ పద్మనాభన్ ప్రసంగించారు కూడా.

న్యూయార్క్‌ప్రతి

న్యూయార్క్, జులై 9

ప్రారంభం	32.20
ముగింపు	32-19

నాగార్జునసాగర్ కంట్రోలు బోర్డు

ఆగస్టు 1 నుండి రాష్ట్ర సెక్రటేరియటులో విలీనం

హైదరాబాదు, జులై 9

నాగార్జునసాగర్ కంట్రోలు బోర్డును రాష్ట్ర సెక్రటేరియట్‌లో ఒకభాగం చేసే ప్రతిపాదన వచ్చే ఆగస్టు 1 నుండి అమలు జరుపబడుతుంది. (ఆ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఆమోదించినది.)

నాగార్జున సాగర్ ప్రత్యేక కార్యదర్శి బోర్డు ఎక్సు అఫీషియో అడ్మినిస్ట్రేటర్ అవుతారని ఒక అధికార ప్రతినిధి నేడు విలేఖరులకు చెప్పారు. బోర్డువ్యవస్థలో మార్పేమీ ఉండదు. ఇంతకు ముందు డాం నిర్మాణంతోనే సంబంధపెట్టుకొంటున్న యీ బోర్డు ఇక ముందు కాల్వల నిర్మాణంపనిని కూడ చేపడుతుంది.

కొత్త ఏర్పాటు అంచనాలు మున్నగువాటి మంజూరిలో జాప్యాన్ని తొలగిస్తుందని అధికార ప్రతినిధి అన్నారు.

రాష్ట్రపతి కార్యదర్శికి మెమోరాండం

అడ్వాన్సు ప్రతి సమర్పణ

నేడే రాష్ట్రపతితో శ్రీ శంకర్ సమావేశం

న్యూఢిల్లీ, జులై 9

కేరళ ప్రభుత్వం మీద ఆరోపణలతో కూడిన మెమోరాండంఅడ్వాన్సు ప్రతిఒకటి యీవేళ సాయంత్రం రాష్ట్రపతి కార్యదర్శికి శ్రీ ఆర్-శంకర్ అందజేశారు. రేపు ఆయన రాష్ట్రపతిని కలిసి మెమోరాండం లాంఛన ప్రాయంగా అందజేస్తారు. కేరళగవర్నర్ డా॥ రామకృష్ణారావుకు రేపు ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి- టి- ఛాకో మెమోరాండం అందజేయ గలిగేందుకయి కె- పి- సి- సి- ప్రధాన కార్యదర్శి శ్రీ ఆస్టిన్ ఈరాత్రి మెమోరాండం ప్రతితో ఢిల్లీనుండి త్రివేండ్రానికి విమానంలో బయలుదేరారు.

రాష్ట్రపతి శ్రీశైల యాత్ర

హైదరాబాద్, జులై 9

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ వచ్చేనెలలో యిక్కడికి వచ్చినప్పుడు కర్నూలుజిల్లా నల్లమలి అడవులలోని శ్రీశైలం దేవాలయాన్ని సందర్శిస్తారు.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం రాష్ట్రపతి ఆగస్టు 8వ తేదీన హైదరాబాద్ వచ్చి 20వ తేదీ వరకూ ఇక్కడ ఉంటారు

కర్నూలు- గుంటూరు మెయిన్ రోడ్డులోని దోర్నకల్‌కు శ్రీశైలం కలిపే 82మైళ్ళ చక్కని రోడ్డునిర్మించబడింది- శివరాత్రి ఉత్సవ సందర్భంగా దేశమంతటి నుండీ లక్షలాది యాత్రికుల్ని ఆకర్షించే శ్రీశైలకు వేసవిలో తప్పించి వెళ్ళడం కష్టమైన పని.

శ్రీశైలాన్ని యాత్రా కేంద్రంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్రప్రభుత్వం తగుచర్యల్ని తీసుకొన్నది. అక్కడొక సంస్కృత పాఠశాల తెరవబడింది.

కాశ్మీరు కోలుకోవాలంటే క్షణం ఐదు కోట్ల విలువకు ఆహారం అవసరం

-గతతొమ్మిదేళ్ల అభివృద్ధి కృషి మట్టిపాలైందని బక్షీ ఆవేదన

శ్రీనగర్, జులై 9

కాశ్మీర్‌లోయలోను జమ్మూ కాశ్మీర్ ఇతర ప్రదేశాల్లోను గతవారం వరదలవల్ల కనీసం 30 ముది చనిపోయారనీ తాను ఎన్నో కళేబరాల్ని జీలం నదిలో చూశాననీ కాశ్మీర్ ప్రధాని బక్షీగులాంమహ్మద్ అన్నారు.

రాష్ట్రంలోవరదలవల్ల కలిగిన నష్టాన్నిగూర్చి మాట్లాడుతూ బక్షీ రాష్ట్రంలోని ప్రతిఇంజనీరు, డాక్టర్లు అంతవరకెందుకు ప్రతిప్రభుత్వోద్యోగీ యావన్మంది ప్రజలూ పగలనక రాత్రనక ఇక పనిచేస్తేనే మరమ్మతులు సాధ్యపడతాయన్నారు. ఆఫీసు పని గంటలు సాధారణ పని శక్తి అంటూ కూర్చుంటే ఏమీలాభంలేదని ఆయన హెచ్చరించారు. ఇటు రాష్ట్రం అటు కేంద్రమూ కాకుండా ఇతరరాష్ట్రాల వారుకూడాసాయపడినప్పుడే కాశ్మీర్ కోలుకోగలుగుతుందని బక్షీఅన్నారు

"గడచిన 9సం॥ రాలుగా జరిగిన అభివృద్ధికృషిఅంతా యీవరదలవల్ల నాశనమై పోయింది. ఎన్నివిధాల వీలయితే అన్నివిధాల సాయపడవలసిందిగా కేంద్రాన్ని అభ్యర్థిస్తున్నాం, 1947లో వచ్చిన వరదల స్థితికన్న ఇది మరింత ఘోరం. నాటి ఆహారావసరాలకన్న ఇప్పుడు దిగుమతులు అధికంగా జరగాల్సిఉంది. ఈయేడాది ఆహారపరిస్థితిని తట్టుకుంటూ బ్లాక్‌మార్కెటును నిరోధించి ప్రజలకు తిండి పెట్టాలంటే కాశ్మీర్‌కు ఐదుకోట్లు అవసరం" అని ప్రధాని బక్షీగులాం మహ్మద్ చెప్పారు.

ఎంతో ముందు వెనక లాలోచించి రాష్ట్రప్రభుత్వం రేషన్డు ఆహార ధాన్యాల ధరలు పెంచవలసిందని బక్షీ తెలిపాడు. పట్టణాల్లో రూపాయి! 3 సేర్లు గ్రామాల్లో రెండున్నర సేర్లు ధాన్యం అమ్మబడుతుందన్నారు. ఇప్పటివరకూ రూపాయికి 4 సేర్లు అమ్మారు. ఎంత వీలైతే అంత ఆహార ధాన్యాలను వాడకం తగ్గించి ప్రభుత్వానికి అందజేయాల్సిందిగా బక్షీ కాశ్మీర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కాశ్మీరు లోయ వరదలవల్ల రోడ్లన్నీ చెడిపోయాయి, ఇరిగేషన్ కాల్వలు వరదకట్టలూ అన్నీ మరమ్మతులు కోరుతున్నాయి, లక్షల విలువగల కలప కొట్టుకు పోయింది గ్రామాలలో లెక్కలేనన్ని ఇండ్లు కూలిపోయాయి- ఇతర సమస్యలు ఏవీ లేకపోయినా యీ పరిస్థితుల్లో ఎవరుగాని నిలాళా నిస్పృహాలకు లోనుకాకుండా ఉండజాలరు. ఇన్నాళ్లూ భారతదేశం ఎంతగానో కాశ్మీరును ఆదుకుంటున్నది. ఇప్పుడా ఆదరణ మరింత అవసరం అని బక్షీ గులాం మహమ్మద్ ప్రకటించాడు.

జాతీయ సారస్వత సమితి

ఆగస్టు 15 నుండి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటన

హైదరాబాదు, జులై 9

ఆంధ్రప్రదేశ్ జాతీయ సారస్వత సమితి ఆగస్టు 15 నుండి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించి సాహిత్య సభలు నిర్వహించనుంది.

కొట్టాయంవద్ద కొట్లాటలలో ఒకకాంగ్రెసువాది మృతి

ఒక కాథలిక్ మత గురువుతో పాటు మరో 12 మందికి గాయాలు

కొట్టాయం, జులై 9

కొట్టాయంకు 26మైళ్ళ దూరానగల మల్లాపల్లిలో ఒక చిన్నగ్రామంలో నిన్న కొట్లాటలు జరిగి కత్తిపోట్లు తిన్న 14 గురిలో నేడొకరు చనిపోయారు- చనిపోయినవ్యక్తి శ్రీ కోసి పెరుమాల్ కాంగ్రెసువాది, గాయాలు తగిలిన వారంతా కమ్యూనిస్టే తరులే నని త్రివేండ్రంనుండి కె-పి-సి-సి- కార్యదర్శి ఎం- కె- ముస్తాఫా ఒక ప్రకటనలో తెలిపారు- గాయపడిన వారిలో ఒక కాథలిక్ ప్రీస్టుకూడా ఉన్నారు. కొట్లాటకు కారణం తెలియ రాలేదు. గట్టిపోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

నదిలో శవం

తూర్పు కల్లాడ ప్రాంతంలో సోమవారంనాడు కమ్యూనిస్టులకు విమోచన సమర సమితి కార్యకర్తలకు మధ్యజరిగిన కొట్లాట సందర్భంగా పరారీలో ఉన్న ఒకవ్యక్తికయి పోలీసులు గాలిస్తుండగా ఆవ్యక్తి శవం నేడు కల్లాడపడిలో దొరికినట్లు క్విలన్ నుండి వార్తవచ్చింది. బహుశా ఈతడు పోలీసులనుండి తప్పించుకోడానికయి నదిలోకిదూకి ఉంటాడని భావించబడుతున్నది.

కమ్యూనిస్టు ప్రభుత్వం రాజీనామా యివ్వాలి

అదే తమ కనీస కోర్కె అని కేరళ విద్యార్థి సంఘం ప్రకటన

కాలికట్, జులై 9

కేరళ విద్యార్థుల కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ పి.ఎం. మన్మథన్ నేడొక ప్రకటనలో కేరళ విద్యార్థుల కనీస కోర్కె కమ్యూనిస్టుమంత్రివర్గం రాజీనామా యివ్వడమేనని స్పష్టపరిచారు. ఈ ఆశయం నెరవేరే వరకూ విద్యార్థులు విశ్రమించరని ఆయనన్నారు.

ప్రస్తుత ఆందోళనకు దారితీసిన పరిస్థితుల్ని వివరిస్తూ బోటు రేట్లలో విద్యార్థులకు సౌలభ్యం యివ్వడం మున్నగు ఆశల్ని కేరళ ప్రభుత్వం పూర్తిచేయలేదని ఆయనన్నారు.

వరంగల్‌లో కేంద్ర ఇంజనీరింగ్ కాలేజి

ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 125 సీట్లూ తెలంగాణకే యివ్వాలనే ప్రాంతీయ సంఘవిజ్ఞప్తి

రాష్ట్రగవర్నర్‌కు నివేదించ మంత్రి వర్గ నిర్ణయం

హైదరాబాద్, జులై 9

వరంగల్‌లో నెలకొల్పబడే కేంద్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 125 సీట్లనూ తెలంగాణవిద్యార్థులకే రిజర్వు చేయాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణ ప్రాంతీయ కమిటీ చేసిన తీర్మానాన్ని రాష్ట్రగవర్నర్‌కు పంపించాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిర్ణయించింది.

ఈకళాశాలలో ప్రవేశాలను రాష్ట్రప్రభుత్వం కంట్రోలు చేయలేదని ఒక అధికార ప్రతినిధి నేడు విలేఖరులకు చెప్పారు. భారత దేశంలోని వివిధ ప్రాంతాల ప్రతినిధులతోకూడిన కళాశాల పాలకవర్గంచే విద్యార్థుల ఎంపిక జరుగుతుంది.

వరంగల్ ఇంజనీరింగ్ కళాశాలలోని 250 సీట్లలో 125 సీట్లు ఆంధ్రప్రదేశుకు కేటాయించబడినవి. దక్షిణ రాష్ట్రాలు మద్రాసు, మైసూరు, కేరళలకు 75 సీట్లు కేటాయించబడినవి. 50సీట్లకుఆంధ్రప్రదేశుతోసహా మొత్తం అన్ని ప్రాంతాల విద్యార్థుల పోటీ ద్వారా ఎంపిక జరుగుతుంది. అందువలన రాష్ట్రప్రభుత్వం ఈ విషయమై ఏమీచేయలేదని ఆయన అన్నారు.

జాతీయ విద్యార్థి సంఘం ఉస్మానియా విశ్వవిద్యాలయయూనిట్ కార్యవర్గం కూడా నిన్న యిక్కడ సమావేశమై తెలంగాణా ప్రాంతీయకమిటీ సిఫార్సుచేసినట్లు వరంగల్ ఇంజనీరింగ్ కళాశాలలోని సగంసీట్లను తెలంగాణ ప్రాంతానికి కేటాయించాలని విజ్ఞప్తి చేసింది

ఉస్మానియా వైద్య కళాశాలలో 65 సీట్లను తెలంగాణా విద్యార్థులకు కేటాయించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని కార్యవర్గం ఆహ్వానించింది.

రైలుపైనుంచి గండిపడి రాకపోకలకు అవరోధం

అహ్మదాబాద్, జులై 9

పశ్చిమ రైల్వేలోని పలన్‌పూర్-గాంధీధాం సెక్షన్‌లోని రాకపోకలు గత రాత్రి అధిక వర్షాలకు రైలుపై గండిపడిన ఫలితంగా నిలిచిపోయినవని యిక్కడికి చేరిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ఈ గండి రాధన్‌పూర్ నగర పరిధి. అక్కడ నిన్ననే 60 మిల్లీ మీటర్ల వర్షం పడింది.

ఎస్. కె. పాటిల్‌తో సంబూద్రిపాదా చర్చలు

న్యూఢిల్లీ, జులై 9

నేటి ఉదయం యిక్కడికి వచ్చిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ సేటిసాయంత్రం రవాణా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌ను కలుసుకొన్నారు.

రేపు యన రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్, పంత్, ముఖర్జీ దేశాయ్‌లను కలుస్తారు.

రాజధానిలో చర్చలు ముగిసినతరువాత జులై 11 వ ప్రధాని నెహ్రూతో చర్చలకై ఆయన సిమ్లా వెళ్ళగలరు.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ తమ జీవితానందమును యోగ్యతను సంపాదించుకొనుటకు వేడేసు ప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. డాక్టరు గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్చునుత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశము వల్ల లాభం పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్
వాంవల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైదరాబాద్.

అద్భుతమయిన
8 వ సంయుక్త వారము
సుబోధ్ ముఖర్జి వారి
లా
మ్యారేజి

SUBODH MUKERJI PRODUCTIONS present

DEV ANAND
MALA SINHA
PRONOTI
ABHI

DIRECTED BY SUBODH MUKERJI
MUSIC SHANKER JAIKISHAN

తా॥ దేవానంద్, మాలాసిన్హా, అభిశట్టాచార్య, ప్రణతిఘోష్.

ప్యాలెస్ అజంతా

హైదరాబాద్ సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
ప్యాలెస్‌లో ఆదివారం 4 ఆటలు - 12-30, 3-30, 6-30, 9-30 గం॥
అద్భుత ఆకర్షణ.
ప్యాలెస్‌లో 12-7-59 శనివారము వరకు పూర్తి కామెంటరీతో గేవా కలర్ తాజ్‌మహల్ యొక్క రెండు రీల్స్ చూపబడును.
ప్రకాష్ పిక్చర్స్ విడుదల.
(Trapix)

శ్రీ శార్వరి సంవత్సర ఆషాఢ శుక్ల పౌర్ణమి ప్రాతః 9-8 ముహూర్తము 11-58 నా వరకు 7-58 మొదలు 6-33 వరకు (శాలివాహన శకము 1881) 1959 జులై 10 శుక్రవారము

స్వతంత్ర ఆలోచన

"ఎల్లరకు సాయ మొనరించుటకై చేయి చాచియున్నాను. కాని మీ మిత్రుడనై మీరు సలహా నిచ్చెదను. నా సలహా మీరు పాటించుట నా కిష్టము; పాటించక పోయినను నాకు సమ్మతమే! ఎవరిపైనను నా వత్తిడి పడరాదని నా కోరిక. ప్రతివ్యక్తియు స్వతంత్రముగ చింతన జేయవలెను."

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 32380

1959 జూలై 10
శుక్రవారము

ప్రభుత్వోద్యోగుల పర్యటనలు

భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారు గావించిన ఒక ప్రకటనలో ప్రభుత్వోద్యోగుల పర్యటనలను గూర్చి ప్రస్తావించి ఇందువలన కలుగుచున్న వ్యయ ప్రయాసలనువివరించియున్నారు. సాధారణముగా తాము యెక్కడికి వెళ్ళినప్పటికిని ప్రభుత్వములో ఉన్నత పదవులను అలంకరించు అధికారులు తమ స్వాగతముకొరకు అన్ని పనులనువదలి పెట్టుకొని దూరప్రయాణములు చేసి, తమ ఉద్యోగకార్యాలయాలను వదలి వచ్చుట జరుగుచున్నదనియు, యీ పద్ధతి అభిలషణీయము కాజాలదనియు భారత ప్రధానమంత్రి ఉద్ఘాటించియున్నారు. ఈ ఉద్ఘాటన గమనించదగియున్నది. రాష్ట్రాలలోని మంత్రులుకూడ ప్రధాన మంత్రిగారి సలహాలు పాటించి, తమ ఉద్యోగులు చీటికి మాటికి సభల కొరకు, సమావేశాలకొరకు తమ విధ్యుక్త ధర్మములను, తమ కార్యాలయాలను వదలి పెట్టి వెళ్ళు పద్ధతిని సాధ్యమైనంతవరకు తగ్గించివేయుటకు తగు యేర్పాటులు గావించుట సమంజసముగా నుండగలదు. ॥

చిన్న చిన్న సభలకొరకు యేవో సమావేశాలకొరకు ఉన్నతోద్యోగులు ఎన్నియో వైళ్ళు ప్రయాణము గావించి, కొన్నిరోజులు గడపి వచ్చుట యేమంత మంచి సాంప్రదాయము కాజాలదు. అనేక సందర్భాలలో కార్యాలయాలకు ప్రజలు యేదో పనిమీద వెళ్ళినప్పుడు కార్యాలయమునకు సంబంధించిన ఉన్నతాధికారి లేనందువలన ఆతని సంతకము కానందువలన, జరుగవలసిన పనులు సకాలములో జరుగక, చాల ఆలస్యము జరుగుచున్న సంఘటనలను యెన్నింటినైనను పేర్కొనవచ్చును. ఇందువలన పరిపాలన యొక్క సమర్థతకు మిక్కిలి నష్టములు గురుచున్నది.

॥ అధికారుల పర్యటన విషయమై నిర్ణీతమైన నియమాలు నిబంధనలు చేయబడుట మిక్కిలి అవసరము. ఉత్తమ యిచ్ఛాప్రకారము పర్యటనల కార్యక్రమమును నిర్ణయించుకొను పద్ధతి వలన కార్యాలయపు పనులలో జరుగుచున్న ఆలస్యాలు గమనించదగియున్నవి. కొన్ని సందర్భాలలో పర్యటన చేయవలసిన ఆవశ్యకత లేనటువంటి ॥ ఉద్యోగులుకూడ విశేషించి, స్పెక్ర టేరియట్‌కు సంబంధించిన సహాయ కార్యదర్శులు మొదలైనవారు పర్యటనలు గావించుట గమనించదగియున్నది. నిజానికి యీ పర్యటనలు ఆవశ్యకములా యన ప్రశ్నకు సమాధానమును గూర్చి బాగుగా ఆలోచించవలసి యుండును. ఏదో చిన్న ఉత్సవానికి అధ్యక్షతవహించుటకొరకో, లేక యేదోసమావేశానికి ప్రారంభోత్సవము గావించుటకొరకో లేక మరి యే అప్రధానమైన కార్యక్రమములో పాల్గొనుట కొరకో ఉన్నత పదవులలో నున్నవారు తమ కాలమును, శక్తిని వ్యర్థముచేసి, పర్యటనలు గావించుటవలన సిద్ధించు ప్రయోజనము శూన్యము. అంతేకాదు యీ పర్యటనల కార్యక్రమములో జరుగు కాలహరణము ఫలితముగ తమ కార్యాలయాలలోని పనులను, కర్తవ్యములను సకాలములో సక్రమముగా నెరవేర్చజాలక, ఉక్కిరి బిక్కిరి యగు అధికారుల నిదర్శనాలు ఎన్నియో కనుపించుచున్నవి. ప్రతినెలకు కొన్నిరోజులు అనివార్యముగా పర్యటన గావించు అధికారుల నిదర్శనాలు గోచరించుచున్నవి॥ ఎవరో యొక మంత్రిగారు యేదోసభకు వెళ్ళినప్పుడు ఆ సందర్భమున పనియున్నను, లేకపోయినను ఉన్నతోద్యోగులైన వారు తమ కార్యాలయాలను నిర్ణీతకర్తవ్యాలను వదలి అక్కడ హాజరగు నిదర్శనాలు గోచరించుచున్నవి.॥

మొత్తముమీద అధికారుల పర్యటనలు ప్రయోజనాత్మకములై యుండవలసిన ఆవశ్యకత కలదు. అనవసరమైన పర్యటనలు సమర్థనీయములు కాజాలవు. ఈ పర్యటనలను గూర్చి కొన్ని నియమాలు ఉండవలసిన అవసరము ఎంతయోకలదు. ఈ పర్యటనలవలన కార్యాలయపు పనులలో ఆలస్యము జరుగుతవ్యము కాజాలదు. ఈ పర్యటనల వలన ప్రభుత్వకార్యాలయాలకు వెళ్ళు కార్యార్థులైన ప్రజలకు వ్యయ ప్రయాసలు సంభవించు పరిస్థితి కలుగకూడదు. ఈ సంగతులు గమనించి ప్రధానమంత్రి చేసిన హెచ్చరికను తగురీతిగా పాటించవలసి యుండును.

మిత్రదేశాలకు యు. ఎస్. సహాయం

వాషింగ్‌టన్, జులై 9

వచ్చే 12 నెలలకై మిత్రదేశాలకై ఆర్థిక సైనికసహాయాన్ని ఇచ్చుటకు సెనెటు 1800 మిలియన్ డాలర్లను ఆమోదించినది.

బోటుపేలి 53 మంది యాత్రీకుల మృతి

హాడర్‌స్ఫీల్డ్, జులై 9

దక్షిణ ఐర్‌లాండ్ పట్టణానికి విహారార్థమై వచ్చిన 60 మంది యాత్రీకులు ఒక మర బోటులో ప్రయాణిస్తూండగా అది పేలి 53 మరణించారు. పడు ఈ బోటులో సరస్సువద్ద గల ఒక రెస్టారెంట్‌కు వెళ్ళుచుండిరి.

ఆరోగ్య సంరక్షణ, కుటుంబ సంక్షేమ సాధన

విరాళ పద్ధతి ఆరోగ్య పథకం లక్ష్యాలగూర్చి కేంద్ర ఆరోగ్యమంత్రి వివరణ

న్యూఢిల్లీ, జులై 9

విరాళ పద్ధతి ఆరోగ్యపథకం క్రింద కేంద్ర ప్రభుత్వోద్యోగులూ, వారి కుటుంబ సభ్యులూ యెప్పటికప్పుడు ఆరోగ్యాన్ని పరీక్షించుటకేందుకు సౌకర్యాలు కల్పించాలని తలపెట్టడమయిందని న్యూఢిల్లీలో మోతీబాగ్-2 లో యీ పథకం క్రింద డిస్పెన్సరీ, కళ్యాణ కేంద్రాల ప్రారంభోత్సవసభ కధ్యక్షత వహిస్తూ, కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ఇటీవల తెలియజేశారు వాటికి విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీ ఎన్. మీనన్ ప్రారంభోత్సవం జరిపారు దీనితో యీ పథకం క్రింద యేర్పాటు చేసిన డిస్పెన్సరీల సంఖ్య 28 కి చేరింది. ఢిల్లీ జనాభాలో దాదాపు 4 లక్షల మందికి వీటివల్ల లాభం కలుగుతోంది.

బయట వుంటూ మందు పుచ్చుకునే రోగులకు యీడిస్పెన్సరీలవద్ద ఎక్కువ కాలాతీతమవుతోందన్న విషయాన్ని ప్రస్తావించి, కొద్దిమంది వైద్యులు ఎక్కువ మంది రోగులకు సేవచేయవలసి వచ్చే యేదేశంలో అయినా యిది తప్పదన్నారు. ఆసుపత్రిలో వుంటూ చికిత్స పొందేవారికి యీ పథకం చాలా లాభదాయకంగా వుంటోందన్నారు.

విరాళాలు చెల్లిస్తూనే ఆసుపత్రిల జాబితాలో చాలామంది ప్రభుత్వోద్యోగులను గురించి ప్రస్తావిస్తూ, వారి భార్యలకు ప్రసూతి సౌకర్యాలు కల్పించాలనీ, వారి బాలల ఆరోగ్యం పట్ల యెక్కువ శ్రద్ధవహించాలనీ శ్రీ కర్మార్కర్ అన్నారు.

వివిధ ప్రభుత్వ వసతివాడలలో నివసించే ప్రభుత్వోద్యోగుల కుటుంబాల సంక్షేమాన్ని పెంపొందించే నిమిత్తం సమన్వితంగా కృషి జరగాలనీ, డిస్పెన్సరీలకు తోడు కళ్యాణ కేంద్రాలనుకూడా నెలకొల్పే పథకాన్ని విస్తృతం చేయడం హర్షదాయకమనీ శ్రీ కర్మార్కర్ అన్నారు.

ఈ డిస్పెన్సరీకి ప్రారంభోత్సవం జరుపుతూ, ఎప్పటికప్పుడు ఆరోగ్యాన్ని పరీక్షించేందుకు సౌకర్యాలు కల్పించడం ముదావహమనీ ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిందని ప్రజలను ప్రోత్సహించాలని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీ ఎస్. మీనన్ అన్నారు. వివిధ ప్రాంతాలలో కళ్యాణ కేంద్రాలను స్థాపిస్తున్నందుకు హర్షాన్ని వ్యక్తపరుస్తూ, సంక్షేమ కార్యక్రమాలవల్ల యెక్కువమంది స్త్రీలు లాభం పొందేటట్లు చూడాలన్నారు శ్రీమతి లక్ష్మీ మీనన్.

అంతకుముందు యీ డిస్పెన్సరీకి ప్రారంభోత్సవం జరపవలసిందని శ్రీమతి లక్ష్మీ మీనన్ కోరుతూ విరాళపద్ధతి ఆరోగ్య పథకం, డైరెక్టరు డాక్టరు టి. ఆర్. తివారీ యీ డిస్పెన్సరీవల్ల దాదాపు 1500 కుటుంబాలకు లాభం కలుతుందన్నారు. ప్రభుత్వోద్యోగుల కుటుంబాలకు యీ పథకం క్రింద మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు నిబ్బంది సర్వదా కృషి చేస్తున్నారని కూడా ఆయన చెప్పారు.

పాఠశాల విస్తృతమైన కృషి జరపాలి

శ్రీ మల్లాది వెంకటకృష్ణశర్మ ప్రసంగం

హైదరాబాద్, జులై 9

మద్రాసులోని ప్రముఖ తమిళ, తెలుగు చలనచిత్ర రచయిత శ్రీ మల్లాది వెంకటకృష్ణశర్మ చిక్కడపల్లిలోని ఆంధ్ర ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవసభ, వనమహోత్సవానికి అధ్యక్షత వహిస్తూ పాఠశాల సాంప్రదాయకమైన మార్గంలో నేగాక అన్ని విధాలా విస్తరించి విద్యార్థుల సౌభాగ్యానికి కృషిచేయాలన్నారు.

స్థానిక విద్యావేత్త వెరుకుమిల్లి భాస్కరరావు పాఠశాల కొత్త భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ కొత్త కార్యదర్శి శ్రీ ఎ. వీరాస్వామి కృషిని ప్రశంసించారు. మాజీ కార్యదర్శి శ్రీ సి. పాచ్ ఆశీర్వాదం యీ పాఠశాల రికార్డుల్ని కొత్త కార్యదర్శికి స్వాధీన పరచినట్లు ప్రకటించబడింది

ఆ ప్రాంతంలోని ప్రముఖ సాంఘిక సేవకురాలు శ్రీమతి ఇల్లింద్ల సుబ్బలక్ష్మమ్మ పాఠశాల ఆవరణలో ఒక మొక్కను నాటింది. పాఠశాల ఉపాధ్యాయులు వీరభద్రుడు, శ్రీమతి సత్యవతికూడ ప్రసంగించారు.

శ్రీ ఎన్. వి. గాడ్గిల్

షోలాపూర్, జులై 9

హైదరాబాదునుండి సాంగ్లి వెళ్ళుతూ నిన్న సాయంత్రం పంజాబ్ గవర్నర్ ఎన్. వి. గాడ్గిల్ షోలాపూర్‌కు వచ్చారు.

సేట్ గోవర్ధన్‌పై పోలీసుల ఫిర్యాదు

హైదరాబాద్, జులై 9

హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో ప్రముఖ జూదగాడని పేర్కొనబడుతున్న సేట్ గోవర్ధన్ మరి అరుగురు "ప్రముఖ వ్యాపారులు"పై పోలీసులు నాలుగవ నగర మేజిస్ట్రేటు శ్రీ నర్సింహారావు ముందు కేసును పెట్టారు

మిగిలిన వారిపేర్లు: శ్రీ యుతులు జి. రామయ్య, లడ్డామల్, బల్బీర్, అహ్మదుఅలీ, కాచురి లాల్, చగన్ లాల్.

పోలీసు అసిస్టెంటు కమిషనర్ శ్రీ పెద్దారెడ్డి జూన్ 22వ తేదీ రాత్రి గౌలిగూడలోని శ్రీ గోర్ధవన్ ఇంటిపై దాడి చేయగా 7 గురు జూదంలో నిమగ్నమై ఉన్నారని పోలీసుల కథనం. సికింద్రాబాదు న్యాయవాది శ్రీ కురేషి శ్రీ గోర్ధవన్ తరపున హాజరవుతున్నారు. [ఎ. ఎన్. ఎస్]

రంగూన్ పత్రికా సంపాదకునికి శిక్ష

రంగూన్, జులై 9

అభ్యంతరకరమైన వ్యాసాన్ని ప్రచురించినందుకు "రంగూన్ డైలీ" అనే పత్రికా సంపాదకుడు యుమాంగుకు స్థానిక మేజిస్ట్రేట్ 18 మాసాల కఠిన శిక్షను, రు. 500 జరిమానాను విధించాడు. ఆ పత్రికా ముద్రణాలయంకూడ స్వాధీనం చేసుకోబడింది. ఆ వ్యాసం సైన్యం, సివిల్ ఉద్యోగుల మధ్య పొరుపులు పెట్టేదిగా ఉన్నదని మేజిస్ట్రేట్ తన తీర్పులో పేర్కొన్నారు

కాన్పూరులో ఎథెర్టన్ వెస్టుమిల్స్ కంపెనీ

ప్రభుత్వ స్వాధీనం

న్యూఢిల్లీ, జులై 9

పరిశ్రమల (అభివృద్ధి, క్రమబద్ధం) చట్టం, 1951 క్రింద నిక్రమించిన అధికారాల ప్రకారం భారతప్రభుత్వం కాన్పూరులోని ఎథెర్టన్ వెస్టుమిల్స్ కంపెనీ లిమిటెడ్‌ను స్వాధీనపరచుకుని ఆ మిల్సుకు ఆథరైజ్డు కంట్రోలర్‌గా శ్రీ ఎస్. కె. జోషీ, ఐ. ఎ. ఎస్. ను నియమించారని కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. కంపెనీ డైరెక్టర్లకున్న అధికారాలన్నీ ఆయనకు వుంటాయనీ, ఒక యాజమాన్యపు సమితి సలహాపై ఆయన పనిచేస్తారనీ కూడా ఆ ప్రకటనలో వుంది ఈ యాజమాన్యపు సమితిలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, జవుళిశాఖ కమిషనరుల ప్రతినిధులుకుతోడు, కాన్పూరులోని న్యూ విక్టోరియామిల్సు శాలూకు శ్రీ పి. కె. సహగల్, ఢిల్లీలోని ఢిల్లీక్లాత్ మిల్సు శాలూకు శ్రీలోక్‌నాథ్‌శర్మ సభ్యులుగా వుంటారు.

శిఖరాగ్ర సమావేశం జరగాలని మాక్మిలన్

'రష్యాకు సంబంధించిన నిర్ణయాల్ని కృశ్చేవ్ మాత్రమే గైకొనగలడు'

లండన్, జులై 9

బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ రష్యాకు సంబంధించిన నిర్ణయాల్ని గైకొనగలడు గనుక తాను శిఖరాగ్ర సమావేశం జరగాలంటున్నానని కామన్సుసభలో బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ ప్రకటించారు.

"బెర్లిన్ సమస్య అందరికంటే అదే మొదటిది ఆతరువాత మిగిలిన సమస్యలున్నవి"

.....

"వారకాంతల" అరెస్టు

గండిపేటనుండి టాక్సీలో తిరిగివస్తుండగా

హైదరాబాద్, జులై 9

జులై 7 వ తేదీ రాత్రి పోలీసులు అబిడ్స్‌వద్ద నలుగురు "వారకాంతల"ను అరెస్టు చేశారు

పోలీసుల కథనం ప్రకారం వారు గండిపేటనుండి టాక్సీలో తిరిగి వస్తుండగా పోలీసులు తమకు చేరిన సమాచారం ప్రకారం దాన్ని నిలిపి అందు ఉన్నవారిని అరెస్టు చేశారు. వారిపై వ్యభిచార నిరోధచట్టంక్రింద త్వరలో కేసు పెట్టబడుతుంది

జూంద గృహంపై దాడి

అసిస్టెంట్ పోలీసు కమిషనర్ శ్రీ పెద్దారెడ్డి నిన్న లిబర్టీ టాకీసు వెనుక గల ఒక గుడిసెపై దాడిచేసి జూదాల నిరోధ చట్టంక్రింద రాజు సింగ్ మరి నలుగురిని అరెస్టు చేశారు.

—[ఎ. ఎన్- ఎస్.]

కళాశాలలు, హైస్కూల్స్‌లో జీతాల హెచ్చింపు

పరిశీలనకు ఎన్. యు. సి. చే ఉపసంఘాల నియామకం

హైదరాబాద్, జులై 9

జాతీయ విద్యార్థిసంఘ ఉస్మానియా విశ్వవిద్యాలయ యూనిట్ కార్యవర్గం నిన్న వి. వి. కళాశాల ఆవరణలో సమావేశమయి ప్రభుత్వ ఉన్నతపాఠశాలలలో ఫీజుహెచ్చింపు, విశ్వవిద్యాలయ కళాశాలలో జీతం హెచ్చింపు సమస్యల పరిశీలనకు రెండు ఉపసంఘాల్ని నియమించినది. శ్రీ కెన్నెత్ దత్ అధ్యక్షత వహించారు. జులై 11 లోగా నివేదికల్ని సమర్పించాలని ఆ ఉపసంఘాలు కోరబడినవి.

వి. వి. మరియు పి. వి. సి తరగతులకు ఉదిన కోచింగ్ తరగతుల్ని నిర్వహించడానికి కార్యవర్గంనిర్ణయించినది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌గా శ్రీ కె. ఆచార్య నియామకం వల్ల కార్యవర్గం హర్షం వెలిబుచ్చినది.

తీగలం నదివరదల తగ్గుదల

శ్రీనగర్, జులై 9

శ్రీనగర్ మరియు కాశ్మీర్‌లోయ యొక్క తదితర ప్రాంతాలలో తీగలం నది వరదలు తగ్గుముఖం పట్టాయి.

ఎం-ఎడ్. ఉపాధ్యాయుల వేతనాల హెచ్చింపు

హైదరాబాద్, జులై 9

రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తున్న ఎం ఎడ్. ఉపాధ్యాయులకు వారి ప్రస్తుత వేతనాల స్కేల్సులో మూడు ఇంక్రిమెంట్లను మంజూరు చేసింది-

కొత్తగా ఉద్యోగాలలో చేరే ఎం. ఎడ్ ఉపాధ్యాయులకు నెలకు రు.110 చొప్పున పారితోషికం చెల్లించబడుతుంది. ఇప్పటికే సర్వీసులో ఉన్నవారికి వారు ఇంక్రిమెంట్లు అదనంగా లభిస్తాయి.

ఎం. ఎడ్. ఉపాధ్యాయుల కన్వెన్షన్ కన్వీనర్ శ్రీ వి. వి. రామకృష్ణారావు ఇందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ బి. ఎడ్. ట్రెయినింగ్ కళాశాలలో ఎం. ఎడ్. ఉపాధ్యాయుల సేవలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎం ఎడ్. ఉపాధ్యాయుల కొరకు కృషి చేసిన ప్రభుత్వోపాధ్యాయుల సంఘం, వ్యక్తులకు శ్రీ రామకృష్ణారావు అభినందనలు తెలిపారు. జులై 12 వ తేదీ ఉదయం 9 గంటలకు తూప్ బజార్‌లో ఎం. ఎడ్. ఉపాధ్యాయుల సమావేశం జరుగుతుంది.

పాక్ సైనికుల కాల్పుల ఉద్ధృతం

అస్సాం సరిహద్దు జిల్లాల ప్రాంతాలపై

షిల్లాంగ్, జులై 9

అస్సాం రాష్ట్రంలోని కాచార్, ఖాసీ జైంతియా కొండల జిల్లాలలో సరిహద్దు ప్రాంతాలపై పాకిస్తాన్ సైనికులు గడచిన రెండు వారాలుగా జరుపుతున్న కాల్పులు ఇంకా ఉద్ధృతం చేయబడినాయని అధికారవర్గాలు తెలుపుతున్నాయి.

ఈ ప్రాంతాలలోని ప్రజలు కాల్పుల ప్రమాదం దృష్ట్యా రక్షిత ప్రాంతాలలోనికి మార్చబడినారు.

బాయి రాష్ట్ర సరిహద్దుకు చేరువగా ఉన్నవని అందువల్ల ఈ ప్రాంతంలో మద్యనిషేధాన్ని విస్తరించడం క్లిష్టమైన అంశం కాగలదని అన్నారు.

కొత్త గూడెంలో రక్షణ కేంద్ర ఆవశ్యకత

శ్రీ టి. బి. విఠల్ రావు ఎం. పి. ప్రకటన

హైదరాబాద్, జులై 9

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టి. బి. విఠల్ రావు ఎం. పి ఒక ప్రకటనలో 20 వేల కార్మికులు పనిచేసే సింగరేణి కాలరీస్‌లో ఒక రక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు-

ఈ గనులలో సాలీనా బొగ్గు ఉత్పత్తి సుమారు 21 లక్షల టన్నులు. శ్రీ విఠల్ రావు తమ ప్రకటనలో ఇలా తెలిపారు:-

గత 60 సంవత్సరాలనుండి ఈ గనులలో బొగ్గు త్రవ్వబడుచున్నా ఇచ్చట రక్షణ కేంద్రం ఏదీ ఏర్పరచబడలేదు ఎప్పుడైనా ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఈ కేంద్రం లేకపోవడంవల్ల వెంటనే కార్మికులకు ఆపన్న హాయం అందించడంలో ఆలస్యమవుతున్నది భారత ప్రభుత్వం ఇటీవల ప్రచురించిన బొగ్గు గనుల ముసాయిదా రక్షణ నిబంధనలను అనుసరించి కొత్తగూడెంలో రక్షణ కేంద్రాన్ని ఏర్పరచవలసిన ఆవశ్యకత కలదు కావున భారత ప్రభుత్వం బొగ్గు గనుల మేనేజిమెంటు ఈ అంశాన్ని గమనించాలని కోరుతున్నాను.

రష్యాలో నిత్యావసర వస్తువుల ధరల తగ్గుదల

మాస్కో, జులై 9.

సోవియట్ దేశంలో కొన్ని నిత్యవినియోగవస్తువుల ధరలు తగ్గింపబడ్డాయి. ఉదాహరణకు సైకిళ్ళధరలు 21 శాతం, కొన్నిరకాల కెమేరాల ధరలు 19 శాతం, గడియారాలు, రేడియోగ్రాముల ధరలు 16 శాతం, ప్రాకుపళ్ళు, బెర్రిపళ్ళ సాలాయంధర 19-20 శాతం తగ్గింపబడ్డాయి. ఈ ధరల తగ్గింపుద్వారా ప్రజలకుపాలీనా 6,000,000 000 రూబుళ్ళ లాభం కలుగుతుంది.

ఆంధ్ర-బొంబాయిసరిహద్దులో మద్య నిషేధ విస్తరణ

బొంబాయి ప్రభుత్వ అభ్యర్థనకు రాష్ట్రప్రభుత్వ అనంగీకారం

హైదరాబాదు, జులై 9

బొంబాయి రాష్ట్ర సరిహద్దు వెంట మూడు మైళ్ళకు మారుగా పదిమైళ్ళ వరకు మద్య నిషేధమును ప్రవేశపెట్టవలసినదిగా బొంబాయి ప్రభుత్వం కోరగా ఆంధ్ర ప్రదేశ్ మంత్రి వర్గం ఈ కోర్కెను అంగీకరించలేదు.

అధికార ప్రతినిధి పత్రికల వారికి ఈ విషయాన్ని వివరిస్తూ ఆంధ్ర-బొంబాయి సరిహద్దు వెంట మద్య నిషేధ ప్రాంతాన్ని పెంచడమనగా ఆ ప్రదేశాలందు కల్లు గీత, సారా అమ్మకాన్ని నిషేధించవలసి రాగలదని, తెలంగాణా ప్రాంతంలోని చాలా భాగం తాడి-ఈతచెట్లు లేం

కల్తీపాలుఅమ్మినందుకు కఠిన శిక్ష

సూరత్‌లో ఒక పాల వ్యాపారికి

సూరత్, జులై 9

పాలలో 13 శాతం నీళ్లు కలిపి అమ్మినందుకు ఇక్కడ ఒక పాల వ్యాపారికి సూరత్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటు మూడు నెలల కఠిన శిక్ష, వెయ్యిరూపాయల జరిమానాను విధించారు.

"పరిగి"లో వనమహోత్సవము

పర్గి, జులై 9

పర్గిలోని ప్రభుత్వోన్నత పాఠశాల పక్షమున యిచ్చట వనమహోత్సవము వైభవముగా జరుపబడింది. ఉదయం ప్రార్థనానంతరము కిష్టయ్య వీరప్ప అను విద్యార్థులు వనములభివృద్ధిని గూర్చి ఉపన్యసించిరి. తరువాత శ్రీ వి. లక్ష్మీకాంతం టీచర్ వనముల యొక్క విద్యార్థుల కాసక్తి గలుగునట్లుగా మాట్లాడుతూ ఉత్సవాన్ని ఉత్సాహంగా జరుపవలసిందని కోరిరి. పాఠశాలాభివృద్ధికై పాటుబడుతున్న హెడ్మాస్టర్ శ్రీ ఎం. ఏ సిద్దీఖీగారి సేవా భావమును కొనియాడుతూ ధన్యవాదములర్పించిరి. పాఠశాలా వరణలోనే ఉపాధ్యాయులున్ను, విద్యార్థులున్ను కలిసి పూలవి, పళ్ళవిగాక రక రకములైన బాదాపు వంద మొక్కలను నాటిరి.

రాష్ట్రంలో రెవిన్యూ పరిపాలనా విధాన సంస్కరణ

ఛీఫ్ సెక్రటరీ నివేదిక అందిన తరువాత రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, జులై 9

రాష్ట్రంలోని రెవిన్యూ పరిపాలనా విధానాన్ని పునర్వ్యవస్థీకరించాలనే ప్రశ్నను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతీవ్రంగా పరిశీలిస్తున్నది-

రెవిన్యూబోర్డును రద్దుచేయాలని రాష్ట్ర శాసనసభలో పలువురు సభ్యులు కోరుతున్నారు.

ఇటీవల బొంబాయివెళ్ళి అక్కడి రెవిన్యూ పరిపాలనా విధానాన్ని పరిశీలించి వచ్చిన రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. పాయ్ యీ నెల చివరి వారంలో కమ్యూనిటీ ప్రాజక్టుల వార్షిక మహాసభకు హాజరయ్యే నిమిత్తం బెంగుళూరు వెళ్ళినప్పుడు మైసూరులోని పరిస్థితిని పరిశీలిస్తారు.

ఛీఫ్ సెక్రటరీ తన నివేదికను సమర్పించిన తరువాత ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని ప్రకటిస్తుంది. ఆగస్టుమధ్యలో ప్రధాన కార్యదర్శి తన నివేదికనుసమర్పిస్తారు.

నల్లగొండజిల్లాలో అభివృద్ధికృషి

కలక్టర్ శ్రావణకుమార్ విజ్ఞప్తి

నల్లగొండ, జులై 9

జిల్లా అభివృద్ధి ఉద్యోగ బృందము సమావేశానికి కలక్టర్ శ్రావణకుమార్ అధ్యక్షతవహిస్తూ నల్లగొండ జిల్లాలోని వివిధ కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకులు సాధించిన అభ్యుదయాన్ని సమీక్షించారు.

జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ సి. గణేశ్‌సింగ్ వివిధ బ్లాకులలో జరిగిన పనుల్ని వివరించారు.

1959-60 సంవత్సరానికినిర్దేశించబడినపనుల్ని త్వరితగతిని పూర్తిచేయాలని కలక్టర్ బి. డి. ఓ. లందరికీ విజ్ఞప్తి చేశారు.

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీమన్నారాయణ పోచంపల్లి భూదాన గ్రామాన్ని అభివృద్ధి చేసే విషయమై చేసిన సూచనల్ని కూడ ఉద్యోగులు పరిశీలించారు.

హైదరాబాద్ విద్యార్థినికి స్టాక్‌హోం స్కాలర్‌షిప్

హైదరాబాద్, జులై 9

గత సంవత్సరం ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేటు డిగ్రీయిచ్చిన కుమారి ఫతిమాసుజాతకు స్టాక్‌హోం విశ్వవిద్యాలయం సాంఘిక సంక్షేమంలో డిప్లొమానిచ్చినది.

తాను మరణిస్తే నిక్సన్‌కు సర్వాధికారాలుంటాయి: ఐక్

వాషింగ్‌టన్, జులై 9

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు విలేఖరుల గమనిలో ముచ్చటిస్తూ తాను మరణించినా, అశక్తుడనయినా ఉపాధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ అధ్యక్షుడై యుద్ధంలో అణు ఆయుధాల ఉపయోగానికి ఉత్తర్వు చేయడంతో సహా అన్ని అధికారాలనూ కలిగి ఉంటాడన్నారు.

అవసరమైతే ఛీఫ్ కమాండర్ తన బాధ్యతకు తగిన హక్కుల్ని ఎందుకు వినియోగించుకొనడు? అని ఆయన ప్రశ్నించారు. (అమెరికా అధ్యక్షుడు సైన్యానికి సర్వాధికారి కూడ.)

పశువుల మేతగా కర్రపెండలం

న్యూఢిల్లీ, జులై 9

పశువుల మేతగా ఉపయోగించే కర్రపెండలం ముక

ఆగ్నేయ ఆసియాలో మీ సరుకులు వెంటనే అమ్ము పరోక్షపు ఉద్యమే విజయవంతి చేయండి

ఆగ్నేయ ఆసియా దేశాలకు ఏ సరుకులు అవసరమో - అనే సరుకులు - అనగా ఆహారపు, వస్త్రాలు, తేయాకు, చేనేతగుడ్డలు, చేతివస్తువులు, నైరిక్కు, కట్టె మెడిసిన్లు, ఇలా తయారయ్యేవన్నీ ఇంకా సరుకులు మొదలైనవి ఇండియాలో ఉత్పత్తి అవుతాయి. ఇప్పుడు మీరు వాటిని విదేశమంపేస్తే వారు కొంటారు. గ్రాడ్యుయేట్ అవకాశములలో లంచ ప్రాముఖ్యమైన రకాలు మార్కెటు గురించి, ఎగుమతి ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్‌వారు ప్రత్యేక పరిశీలన జరిపారు. బంగాళాతరాలలో అనేకరోట్లు ఉన్న మా ప్రాంతాలు, ఏజెంట్లు, కన్సల్టెంట్లు, అప్పటికప్పుడు. మీకు సలహా ఇచ్చి సహాయం చేయడమే నిశ్చయంగా ఉన్నారు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్, మదరాసు.

శాంచీలు: బొంబాయి, మద్రాసు, కలకత్తా, న్యూఢిల్లీ, హైదరాబాదు
ఇంకనూ దక్షిణ ఇండియా అంతటా
ఓవర్‌సీస్ బ్రాంచీలు: రంగూన్, కొలంబో, జపాన్, కౌలాలంపూర్, పెనాంగ్, సింగపూర్, మలాకా, బాంగ్‌కాక్, హాంగ్‌కాంగ్
పనంచేయుటకు ఏజెంట్లు, కరస్పాండెంట్లు కలరు
ఎం. సిటి. ముత్యయ్య చెట్టి — ఎ. ఎం. రామస్వామి జనరల్ మేనేజరు

హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్

ప్రకటన

హైదరాబాద్, కాకినాడ, తంజావూర్ నగరములలో బాట్‌డోర్ ఇంటర్వ్యూయింగ్ పనులకుగాను చదువుకున్న మహిళలనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. కాకినాడ, హైదరాబాద్ నగరములలో పనిచేయుటకు దరఖాస్తులు పెట్టుకున్న మహిళలు తెలుగులోను తంజావూరు నగరములో పనిచేయువారు తమిళములోను మంచి ప్రవీణత కలిగి యుండవలెను. గ్రాడ్యుయేట్లకు ప్రాముఖ్యం యివ్వబడును. అన్ని అలవెన్సులుకలిసి వేతనము నెలకు రు 275/- (రెండు వందల డెబ్బదిఐదు రూపాయలు)

దరఖాస్తులు మార్కెటింగ్ రీసెర్చిడిపార్టుమెంట్, హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్, పోస్టు బాక్సు నెం. 409, శాంబేవారికి 1959 సం॥ జులై 15 వ తేదీలోపల అందునట్టు పంపవలెను.

సం॥ యం. యన్. మీనన్.

పసందైన 18 వ సంయుక్త వారము

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్ వారి

ఇల్లరికం

నాగేశ్వరరావు, జమున, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, సి.ఎస్.ఆర్, గిరిజ,

కమల్ & రాజేశ్వర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు :- 3-15, 6-15 మరియు 9-30.

మరియు రాజరాజేశ్వరి - వరంగల్.

(Nima) నవయుగ రిలీజ్.

4 వ సంయుక్త వారము

అద్భుత సాహసకృత్యములతో నిండిన చిత్రము.

శాంతినికేతన్ ఫిల్మ్స్

'సి. ఐ. డి. గరల్'

నాగిశాబాలి, జాలిగాన్ సహాని, కన్హయలాల్, పతంజల్, కుముద్ త్రిపాఠి, హెలెన్.

అశోక్ మనోహర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల. (Trupix)

రేడియో కార్యక్రమములు

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

శనివారం, జులై 11

ఉ॥ 6-30 సుప్రభాత్ రి), 6 35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిగీతం ఇని, 7-00 తె-వా, 7-15 విజయవాడ 7-45 సంగీతశిక్షణ 8 00 ఆం-వా, 8-15 హిం-వా, 8-3 బాలానందం 9-00 పసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1 00 వనితావాణి [విజయవాడ నుండిరిలే] 1 30 తి శ్రీహరి బృందం: భక్తిసంగీతం, 1 50 తె-వా, 2-00 వ యొలిన్: నిలయ విద్వాంసుడు 2-10 ఉ-వా, 2 20 పిల్లల కార్యక్రమము [విజయవాడ నుండి రిలే] 3.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6:00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నగరవాణి 7-00 తె-వా, 7-15 ఘజల్ [రి], 7-30 ప్రసంగం [విజయవాడనుండి రిలే] 7-40 ఉర్దూలో ప్రసంగము, 7-50 లోతల ఉత్తరాలకుజవాబులు తెలుగు] 8-00 ప్రసంగం 8 15 యన్, దంతాలే [వి] 8-30 రేడియో న్యూస్ రీల్ 8.40 విరామ సంగీతం [రి] 8 45 సుగమ సంగీతం 9 00 ఆం-వా, 9-15 హి-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

ఉ॥ 6 30 హైదరాబాద్ ఎ వలె 9 00 ప్రసార సమాప్తి.

30.86 మీ [9720 కిలోసైకిళ్లు]

మ॥ 12 30 హైదరాబాద్ ఎ వలె 2-10 వ యొలిన్: నిలయ విద్వాంసుడు 2-20 హైదరాబాదు ఎ వలె 3-00 ప్రసార సమాప్తి.

60.14 మీ [4988 కిలోసైకిళ్లు]

సా॥ 6 00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7 30 హైదరాబాద్ ఎ వలె, 7.40 శ్రీహరిబృందం: భక్తిగీతాలు 7-50 హైదరాబాద్ ఎ వలె 9-15 వీణ వల్లరి [విజయవాడ నుండి రిలే] 9-30 హైదరాబాద్ ఎ వలె. 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు [840 కిలోసైకిళ్లు]

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 వార్తా సంగీతము, 6-40 భక్తిగీతాలు, 7 00 తె-వా, 7-15 అరిపిరాల సత్యనారాయణ మూర్తి వయొలిన్: 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, [హైదరాబాదు నుండి రిలే] 1-00 వనితావాణి 1-30 గానసుధ [రి], 1-50 తె-వా, 2 00 వాద్యసంగీతం [రి], 2.20 బొమ్మరిల్లు 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6 15 గ్రామస్థుల కార్యక్రమము 7.00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 జీవితం ఆనంద మయం: కళా జీవి దృష్టిలో ప్రసంగం 7 40 చిత్రగానం [రి], 8 00 అరిపిరాల సత్యనారాయణమూర్తి: వయొలిన్ 8 30 రేడియోన్యూస్ రీల్ 8 40 సుమ్ సంగీత్ [రి], 9-00 ఆం-వా, 9-15 హిం-వా, 9 30 అఖిల భారత సంగీత కార్యక్రమము 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

బొంబాయి నగరంలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం

వర్తమాన సంవత్సరపు తొలి మూడు నెలల్లో రు 3 కోట్ల సేకరణ

బొంబాయి, జులై 9

వర్తమాన ఆర్థిక సంవత్సరం లోని తొలిమూడునెలల్లో గ్రేటర్ బొంబాయిలో దాదాపు రు. 3 కోట్ల వరకు చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం క్రింద వసూలయినవి. గత సంవత్సరం తొలి మూడు నెలల్లో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం క్రింద గ్రేటర్ బొంబాయిలో వసూలయిన మొత్తం రు. 1.34 కోట్లు క్రిందటి జూన్ నెలలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం క్రింద వసూలయిన మొత్తం రు. 1 34 కోట్లు. ఈ సంవత్సరం గ్రేటర్ బొంబాయిలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమంక్రింద రు- 11 కోట్ల సేకరణకు నిర్ణయించుకొనబడినది.

ఉస్మానియా సెనెటుకు అసెంబ్లీనుండి కాంగ్రెస్ సభ్యులు

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టి కార్యవర్గం ఎంపిక

హైదరాబాద్ జులై 9

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గం నిన్న అసెంబ్లీ కమిటీ హాలులో సమావేశమై ఉస్మానియా యూనివర్సిటీ సెనెట్‌కు లెజిస్లేచర్‌నుండి కాంగ్రెసు కోటారు అభ్యర్థుల ఎంపిక జేసినది. ఈ సమావేశానికి పార్టీలీడర్ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

అసెంబ్లీనుండి 6 గురు అభ్యర్థుల సెనెటుకు పంపించాలి. వీరిలో నలుగురు కాంగ్రెసువారై ఉండగలరు. కౌన్సిల్ సెనెటుకు ఇద్దరు సభ్యులు పంపుతుంది. వీరిలో ఒకరు కాంగ్రెసు అభ్యర్థియై ఉండగలడు.

అసెంబ్లీనుండి కాంగ్రెసు సభ్యులుగా సెనెటుకు వెళ్లకు చేయబడిన వారు కె. వాసుదేవనాయక్, అచ్యుత రెడ్డి, పి-వి నరసింహారావు, డాక్టర్ ఎమ్-ఎస్-లక్ష్మీరనయ్య. లెజిస్లేటివ్ కౌన్సిల్‌నుండి శ్రీమతి ఫైజ్ ఉన్నీసాబేగం సెలక్టు చేయబడినది. ఈ నెల ఆఖరువారంలో ఆంధ్రప్రదేశ్‌కు నెహ్రూ రానున్న సందర్భంగా ఏర్పరచవలసిన కార్యక్రమాన్ని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గం నిర్ణయించినది-

వ్యవసాయ పరిశోధనలో అణుశక్తి ప్రయోజనాలు

శాస్త్రవేత్తల ఉన్నత శిక్షణకు అమెరికా సహాయం

ఇథాకా, జులై 9

వ్యవసాయ పరిశోధనలో అణుశక్తి ప్రయోజనాలను గురించి జులై 20వ తేదీనుంచి రెండు నెలలపాటు ఉన్నత శిక్షణపొందే 18 దేశాలశాస్త్రవేత్తలకు, అమెరికా ప్రభుత్వంమరియు కార్నెల్ విశ్వవిద్యాలయం ఆతిథేయులుగా ఉంటారు.

సుమారు సగంమంది వర్కూ బిరోపా ఖండానికి చెందిన దేశాలకు లాటిన్ అమెరికా, మధ్యప్రాచ్యం, దూరప్రాచ్య దేశాలకు చెందిన శాస్త్రజ్ఞులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు.

ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా పనిచేస్తున్న ఆహార వ్యవసాయ సంస్థ, అంతర్జాతీయ అణుశక్తి కమిషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నవి.

వివిధ దేశాలలో శాస్త్రజ్ఞులస్థాయిని వ్యవసాయ పరిశోధనలు చేస్తున్న అనుభవజ్ఞులను ఆయా దేశాల ప్రభుత్వాలు ఎన్నికచేసి ఈ శిక్షణ నిమిత్తం పంపుతవి.

ప్రపంచంలో అణు పరిశోధనల్లో ఆరితేరిన ప్రముఖ శాస్త్రవేత్తలతో పాటు, మొత్తం 14 మంది బహుముఖ ప్రజ్ఞాశాలురు ఈ శాస్త్రజ్ఞులకు బోధిస్తారు.

యంత్ర సామగ్రి దిగుమతి

యునైటెడ్ స్టేట్సునుండి

న్యూఢిల్లీ, జులై 9

యునైటెడు స్టేట్సు యెగుమతి దిగుమతి బ్యాంకు కార్యక్రమంక్రింద, యంత్రాలు, యంత్ర సామగ్రి దిగుమతి చేయడం కోసం జారీచేసిన లైసెన్సుల క్రింద యీ రవాణా సరుకుల్ని యునైటెడు స్టేట్సు భారత దేశాల పతాకలు యెగురవేసే నౌకల్లోనే రవాణా చేయాలని దిగుమతివాణిజ్య కంట్రోల్ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈపరతు ఉల్లంఘించి పంపిన సరకుల్ని కస్టమ్సు అధికారులు విడుదల చేయరు.

జమ్ము-కాశ్మీర్‌లోని వరద ప్రాంతాలు

ప్రధాని బక్షీ సందర్శన

శ్రీనగర్, జులై 9

కాశ్మీర్ ప్రధాని బక్షీగులామహ్మద్ జమ్ము-కాశ్మీర్ సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ ఎస్-డి వర్మతోకలసి మూడు గంటలపాటు విమానంలో వరద ప్రాంతాలను చూశారు-

తిరిగి జమ్ము చేరగానే మంత్రులు, ఉన్నతాధికారుల్ని సమావేశపరిచి వరద పరిస్థితిని చర్చించారు-

కేరళ వారం

జులై 14 నుండి 21 వరకు జరుపుటకు పిలుపు

హైద్రాబాద్, జులై 9

నాగార్జునసాగర్ డామ్ స్థలంలో సమావేశమైన ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం జులై 14 నుండి 21 వరకు కేరళ వారాన్ని జరుపవలసినదిగా కార్మికులకు పిలుపునిచ్చినది. జులై 21న సాధారణ సమ్మెతో ఈ వారం సమాప్తం కాగలదు.

అభివృద్ధి కృషికి మూడు ప్రాతిపదిక సంస్థలు

శ్రీ బి ఎస్. మూర్తి ప్రసంగం

న్యూఢిల్లీ, జులై 9

అభివృద్ధి కృషికి గ్రామ స్థాయిలో ప్రాతిపదిక సంస్థలైన గ్రామ పంచాయితీ, సహకార సంఘాలు, గ్రామ పాఠశాలలను పటిష్టంచేయాలని కేంద్ర సమాజ వికాస, సహకార శాఖ ఉప మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి సర్దార్ పటేల్ విద్యాలయంలో శిక్షణార్థుల శిక్షణ శిబిరానికి హాజరవుతున్నవారికి సలహా చెప్పారు. అక్కడ శిక్షణ పొందుతున్నవారిలో అనధికారులు కూడ వున్నారు. పంజాబు, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, హిమాచల ప్రదేశ్‌లలో పనిచేస్తున్న అనధికారసంస్థల ప్రతినిధులుగా వారు శిక్షణలో పాల్గొంటున్నారు. వారు బ్లాకు అభివృద్ధి సంఘాల సభ్యులకు శిక్షణ యిస్తారు.

అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి అమలు జరిపే ప్రతి గ్రామ పంచాయితీ, కేంద్ర పార్లమెంటు, రాష్ట్ర శాసనసభ, జిల్లా పరిషత్తు, బ్లాకు అభివృద్ధి సంఘాల వంటిదనీ, పైస్థాయిలోని ప్రజా స్వామిక సంస్థల మనుగడ పంచాయితీపైనే ఆధారపడివున్నదనీ శ్రీ బి. యస్. మూర్తి అన్నారు.

మహిళామండలి, యువక మండలి లాంటి స్వచ్ఛందసంస్థ సహకారంతో సర్వజన ఉపసంఘాలను నెలకొల్పాలనడం అభివృద్ధికి సంబంధించిన అనేక విషయాలలో మంచిశిక్షణపొందివుండి పంచాయితీ ఎన్నికలలో పాల్గొనడానికి యిష్టపడని వారికోసమనీ గ్రామ సహకార సంఘం గ్రామ ప్రజల ఆర్థిక ప్రయోజనాలను కాపాడే స్వచ్ఛంద సంస్థ అనీ ఉపమంత్రి చెప్పారు.

డెన్ మార్కు, జపాను తదితర దేశాలు సాధించిన సహకార ఉద్యమ విజయాలనుగురించి ప్రస్తావిస్తూ గ్రామ ప్రజలు పరస్పర సహాయము ద్వారా అభివృద్ధి చెందడానికి వీరి ప్రజలకు సహాయపడేసంస్థగా సహకార సంఘాలుండాలనీ గ్రామంలోని ప్రతికుటుంబం సహకార సంఘంలో సభ్యత్వము కలిగి వుండాలనీ, గ్రామ పాఠశాలలు గ్రామ ప్రజల సాంస్కృతిక ప్రయోజనాలను రక్షించాలని శ్రీ బి. యస్. మూర్తి తెలియజేశారు.

బొగ్గుగనుల్లో అగ్నిప్రమాదాలు

గనుల వ్యవహార సంఘమువారి నివారణ చర్యలు

న్యూఢిల్లీ, జులై 9

అనన్‌సోల్ సమీపంలోనిఝారియాలోను ఇతర బొగ్గు గనుల్లోను హఠాత్తుగా సహజసిద్ధంగా కలుగుతూ ఉండే అగ్ని ప్రమాదాల్ని నిరోధించడానికి బొగ్గుగనుల వ్యవహార సంస్థవారు అనేక చర్యలు తీసుకుంటున్నారు.

బొగ్గు గనుల యజమానులకు ఈ సంస్థవారు ఆర్థికంగా సహాయం చేయడమే గాక, మంటలులేచిన ప్రదేశాన్ని ఇసుక లేక ఇతర అగ్ని నిర్వాపకవస్తువులతోకప్పివేయడం మొదలైనవిచేస్తున్నారు. ఇలా చల్లడంవల్ల మంట తగ్గడమే గాక క్రమంగా చల్లరిపోతుంది.

మంటలుచెలరేగే ప్రాంతాలలో ఆ ప్రదేశం చుట్టూ కందకాలు త్రవ్వనున్నారు. ఒక్కోసారి మంటలు లేచే ప్రాంతం అంతా నీటితో నింపివేస్తున్నారు.

ఝారియా, రాణిగంజిబొగ్గుగనుల్లో భూగర్భంలో మంటలులేచే ప్రాంతాలు 50 వరకుఉన్నాయి. ఇందులోకొన్ని బొగ్గు గనుల్ని అగ్నిప్రమాదాల వల్ల చాల కాలంగా మూసివేశారు.

కొన్ని గనుల్లో అగ్ని చెలరేగి దాన్ని ఆర్పడానికే వీలు గాకుండా పోతోంది. అలాంటి స్థలాల్ని మంటలు ఇంకా వ్యాపించకుండా ఉండడానికి పూర్తిగా మూసివేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ అగ్ని ప్రమాదాలవల్ల ఏటా ఎంత బొగ్గు నష్టము అవుతున్నదీ అంచనా వేయడం కష్టం.

మాస్కోకు భారత మంత్రి హుమాయూన్ కబీర్ రాక

మాస్కో, జులై 9

భారత ప్రభుత్వ శాస్త్రీయ పరిశోధనా, సాంస్కృతికవ్యవహారాలమంత్రి డా॥ హుమాయూన్ కబీర్ నిన్న మాస్కో వచ్చినట్లు సోవియట్ వార్తా సంస్థ "టాస్" పేర్కొన్నది. సోవియట్ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సాంస్కృతిక వ్యవహారాల కమిటీ ఆహ్వానంపై ఆయన రష్యాపర్యటనకు వచ్చారు.

బోన్‌లో శ్రీ నందా

బోన్, జులై 9: భారత ప్రభుత్వ ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న యిక్కడ పశ్చిమ జర్మనీ ట్రేడ్ యూనియన్ సంస్థను సందర్శించారు.

పశ్చిమ జర్మనీలో ఒకవారంరోజుల పాటు పర్యటించేనిమిత్తం శ్రీ నందా యిక్కడ ఉన్నారు.

నూనెకొరకై ఇతోధికంగా అన్వేషణలు

మనదేశంలో జరగాలని కేంద్ర మంత్రి మాలవీయ ఉద్బోధ

న్యూఢిల్లీ, జులై 9

దేశపు పారిశ్రామికీకరణ స్థాయిని ఇదే స్థితిలో కొనసాగించుటకు మన దేశంలో నూనెకొరకు అన్వేషణలు విస్తృతంగా జరుగాలని కేంద్రగనులు నూనెశాఖ మంత్రి కె-డి మాలవీయ అపీల్ చేశారు

ఇక్కడ రోటరీక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ నూనెకొరకు అన్వేషణ మన దేశానికి జీవన్మరణ సమస్య అని వర్ణించారు. "మన దేశానికి అవసరమైనంత ఇంధన తైలాన్ని మన దేశంలోనే ఉత్పత్తి చేసుకోవాలి ఒకటిన్నర సంవత్సరాలలోగా ప్రస్తుతంగల నూనె ఉత్పత్తి ఐదు లక్షల టన్నుల నుముప్పది లక్షల టన్నులకు పెంచాలి. మూడవ ప్రణాళికాంతంవరకు 14 లక్షల టన్నుల ఇంధన తైలాన్ని ఉత్పత్తి చేయాలన్న లక్ష్యం పెట్టుకోబడినది".

బొంబాయి-మైసూర్ సరిహద్దు వివాదం

పై. బి చ్యవన్ రాజీనామాను కోరాలని మహారాష్ట్ర సమితి ఆదేశం

కొల్హాపూర్, జులై 9

కొల్హాపూర్ జిల్లాలో తరచుగా టోలు క్రిందగల మున్సిపాలిటీలకు ఇతర స్థానిక సంస్థలకు, మైసూర్ బొంబాయి సరిహద్దు వివాదాన్ని బొంబాయి రాష్ట్ర ముఖ్యమంత్రి పరిష్కరించడంలో విఫలమైనాడని ఆతనిపై అవిశ్వాసాన్ని ప్రకటించవలసిదిగాను రాజీనామా ఇవ్వమని కోరవలసినదిగాను సంయుక్త మహారాష్ట్ర సమితి కొల్హాపూర్ జిల్లాశాఖ కోరినది.

పామ్‌గర్ ఆర్గనైజరుగా శ్రీ టి. సదానందం నియామకం

హైదరాబాద్, జులై 9

ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డు యాజమాన్యములో నడుపబడుచున్న 'పామ్‌గర్' సొసైటీ ఆర్గనైజరుగా పనిచేసిన శ్రీ చుండి జగన్నాథంగారు బొంబాయి ఖాదీకమీషన్‌కు బదిలీఅవుటవలన ఆ స్థానానికి ఖాదీబోర్డు కార్యదర్శియగు శ్రీ టి. సాంబయ్యగారితమ్ముడు శ్రీ టి. సదానందం బి-ఎ గారు నియమించబడినారని తెలుస్తున్నది.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్,

ఫోన్ 4412.

హైదరాబాద్, జులై 9

పల్లా	ఒక్కంటికి	120 రేట్లు
దొడ్డుబియ్యం	62-0-0	64-0-0
నెంబర్లు కొ॥	64-8-0	66- -0
పాంబర్లు పా॥	74-0-0	75-0-0
కొత్తపాంబార్లు	70-0-0	74-0-0
నూకలు	88-0-0	46-0-0
వరంగల్ సాం॥ పా॥	76-0-0	80-0-0
కందులుపెద్దవి కొ॥	68-0-0	65-0-0
కందులుచిన్నవి కొ॥	50-0-0	54-0-0
నువులు	54-0-0	56-0-0
పెసలు కొ॥	47-0-0	48-0-0
బెల్లం	62-0-0	68-0-0
పెసళ్ళు కొ॥	68-0-0	66-0-0
తెల్లజొన్నలు	48-0-0	50-0-0
పచ్చజొన్నలు		40-0-41-0
సిరపశాయలు	200-0-0	202-0-0
పసుపు	75-0-0	80-0-0
పుల్లిగడ్డ కొ॥	16-0-0	21-0-0
చింతపండు కొ॥	140-0-0	170-0-0
నల్లపులవలు	40-0-41-0	-0
తెల్లనువ్వులు	100-0-0	115-0-0
పెద్ద కందిపప్పు	88-0-0	92-0-0
చిన్న కందిపప్పు	80-0-0	84-0-0
పెసరపప్పు	68-8-0	67.8-0
పెసరపప్పు	84-0-0	88-0-0
మినుపపప్పు	74-0-0	75-0-0
లంకపిండి	63-0-0	69-0-0
12 శేర్ల మణుగు		
బెల్లం	16-0-0	17-0-0
యెల్లిగడ్డ	8 8-0	10-8-0
పల్కునూనె		18 8-0
అలగడ్డలు	6-8-7-0	-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

వెండిబంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

నిద్దంబర్ బజార్, ఫోన్ నెం -4890

హైదరాబాదు,	జు॥ 9
బంగారం	118-0
ఆభోక్ చిపులు	118-50
పవరసు	79-0
వెండి 100 తు.	194-00
చిల్లర తు 1॥	1-97

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండరు నోటీసు

దిగువ పనుల నిర్వహించుటకుగాను సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సిటీ ఇంజనీర్, [illegible] మరియు పబ్లిక్ హెల్తు, సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు మరియు డిస్ట్రిక్టుకు వాటర్ వర్క్సు శాఖలలో రిజిస్టరు కాబడిన కాంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని వివరము	కాంట్రాక్టు మొత్తం (రు.)	డిపాజిట్ చేయవలసిన పైకము (రు.)
1. హిమ్మత్ నగర్‌లో బోచమ్మగుడివద్దగల ప్రదేశమునకు సిమెంట్ కాంక్రీటింగ్.	3524/-	88-50

గమనిక:- (1) టెండరు ఫారములు ప్రతిదానికి రు. 1/- చెల్లించి యెడల పైన పేర్కొనబడిన కార్యాలయమునుండి పొందవచ్చును.

(2) పూర్తి ప్లాను మరియు స్పెసిఫికేషనులు, కంట్రాక్టు నిబంధనలు ఆఫీసులో పనిచేయు రోజులయందు ఉ॥ 10-30 నుండి సాయంత్రము 5-0 గం॥ మధ్య చూడవచ్చును.

(3) టెండర్లు సిటీ ఇంజనీర్ చే 16-7-1959 మధ్యాహ్నము 1-0 గం॥ వరకు తీసుకోబడును.

కమిషనర్ తరఫున,
సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

చౌక ఆహారపు ప్యాకెట్లు

ప్రయాణీకుల సౌకర్యార్థము సెంట్రల్ రైల్వేలోని దిగువ స్టేషనుల యందు చౌక ధరలకు పరిశుభ్రమైన శాకాహార, మాంసాహారపు ప్యాకెట్లు అమ్మబడును.

అమ్లా, బొరంగాబాద్, బల్హార్షా, భూసావల్, ధోండ్, దోర్నకల్, హాట్టి, ఇటార్సి, జాల్నా, జబల్‌పూర్, కట్ని, కాజీపేట్, కుర్దువాడి, మన్‌మాడ్, నాసిక్‌రోడ్, నాగపూర్, పూర్ణా, చాందా, సికింద్రాబాద్, పాహాబాద్, షోలాపూర్, వాడి, వార్ధా, ఝాన్సి, మధుర జంక్షన్, ఇగత్‌పురి, పూనా.

శాకాహారపు ప్యాకెట్లు సాంబార్ బాత్, లేక కర్డుబాత్ లేక రైస్ అండ్ భాజి లేక పూరి, భాజి మరియు మాంసాహార ప్యాకెట్లు మటన్ బిర్యాని లేక మటన్ అండ్ చపాతీస్ కలిగియుండును. శాకాహారపు ప్యాకెట్లు ఒకటి రు. 0-25 న. పై. మరియు మాంసాహార ప్యాకెట్లు ఒకటి రు. 0-37 న పై. వివిధ ప్రాంతములలో ప్రత్యేకరమైన పదార్థములు ఆయా ప్రాంతములలో అమ్మకమునకు లభించును.

సెంట్రల్ రైల్వే.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	రు. 14/-
మూడు నెలలకు	రు. 7/-
ఒక పత్రిక వెల	7 నయా పైసలు

మూడు నెలలకు తక్కువ కాలమునకు చందాతీసికొనబడదు.

మేనేజరు
గోలకొండ పత్రిక.

ప్రకటనదారులకు

పగలు 2 గంటల తరువాత మాకు చేరు ప్రకటనలు మరునాటి పత్రికలో వచ్చు బాధ్యత వహించజాలము.

మేనేజరు
గోలకొండ పత్రిక.

అమ్మకమునకు

శ్రీ భవానీ భట్టాచార్యచే ఇంగ్లీషులో వ్రాయబడిన "సోమెనీహంగర్సు" అను నవల ననుసరించి తెలుగులో వ్రాయబడిన "ఆకలి" యను నవల కొలది ప్రతులు మాత్రమేయున్నవి. మంచి డిస్కౌంటు యివ్వబడును.

మేనేజరు
గోలకొండ పత్రిక.

రచయితలకు సూచన

మీరు పంపు వ్యాసములు గాని, వార్తలు గాని కార్యాలయపు వ్యక్తుల పేర పంపకూడదు. ఎడిటరు, గోలకొండ పత్రిక, హైదర్‌గూడ, హైదరాబాదు అని మాత్రము వ్రాయవలెను.

మేనేజరు
గోలకొండ పత్రిక.

హైద్రాబాద్ పిలుపు

మీ బాధలనివారణకొఱకు సంప్రదించండి

(సమయము & లేదేమి మరియు తిరుగు ప్రయాణము దోస్తాగ్రామ్ తగ్గింపు మార్పులు గమనించండి.)

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్యతి వాచస్పతి

హైదరాబాదు నందు 10వ తేదీ (ఉ॥ 7-30నుండి, 12-30 & సాయంత్రం 4 0 నుండి 7-30). తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5591)

నిర్ణీత కాలము తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

పై సమయముల గమనించి వారి సలహా పొందండి.

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, లోదకాళ్లు, లుకోదర్మా, ఉబ్బసము, హిస్టీరియా, అతి మూత్రవ్యాధి, మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు

Navaratna Kalpa Pharmacy
Jullundur City (India)

ప్రకటన

నారాయణస్వామి వ॥ రామయ్య, కంట్రాక్టర్ చిక్కడపల్లిలో నెం. 1-8-307 గల తనబంగ్లాను బల్దేవుకిషన్‌కు అమ్ముచున్నాడు. ఎవరికైన వుజరువున్నచో యీ ప్రకటనతేదీ లగాయతు వారము రోజులలో నాకు తెలుపగలరు.

యస్. సీతారాంరావు,
ఎడ్వకేట్ - జాంబాగ్,
B-1-444, హైద్రాబాద్.

రెండు ప్లాట్ల గొప్పవేలం అమ్మకం

12-7-59 ఆదివారం ఉ॥ 10-0గం॥

మాసాబ్‌టాంక్‌వద్ద, సర్దార్ టాకీస్ సమీపమున పోలీస్ మెస్‌కు ఆనుకొనియున్న 1400 చ. గజముల వైశాల్యముగల రెండు ప్లాట్లు వేలంనందు అమ్మబడును. ప్లాట్లు, మాసాబ్‌టాంక్‌వద్ద నిర్మాణములోనున్న గెజిటెడ్ ఆఫీసర్ల క్వార్టర్లకు సమీపమున గలవు.

యూనివర్సల్ అక్షనీర్స్,
వతన్ బిల్డింగ్స్ ఆనుకొని,
స్ట్రాప్ బజార్, హైద్రాబాద్.
(A. A)

ప్రకటన

సాంకేతిక విద్యాశాఖ, ఆంధ్ర ప్రదేశ్, హైద్రాబాద్-దక్కన్

విషయము: 1959 సంవత్సరమునకు ఇంజనీరింగ్‌లోని 5 సంవత్సరముల ఇంటిగ్రేటెడ్ కోర్సుయొక్క మొదటి సంవత్సరపు తరగతులలో ప్రవేశములు.

పై విషయముగురించి యీ పత్రికలో ప్రచురించిన ప్రకటననుసరించి ఇప్పుడు తెలియజేయునదేమగా లెక్కలు, భౌతికశాస్త్రము, రసాయనశాస్త్రములతో పార్టు-II గా ఇంటర్ మీడియేట్ పరీక్ష ప్యాసయియున్నట్టి అభ్యర్థులు అదే నిబంధనల ప్రకారము ఇతర యోగ్యతలు గలిగినవారుకూడా అనంతపూర్, కాకినాడ మరియు రీజనల్ ఇంజనీరింగ్ కాలేజి వరంగల్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ కోర్సు 5 సంవత్సరముల ఇంటిగ్రేటెడ్ కోర్సు యొక్క మొదటి సంవత్సరపు తరగతిలో ప్రవేశము పొందుటకు అర్హులు. నిమ్న తరగతులు, కొండజాతులు కాని అభ్యర్థులు పార్టు-II లో (లెక్కలు, భౌతికశాస్త్రము, రసాయనశాస్త్రము) మొత్తము మార్కుల 50 శాతమునకు తక్కువలేకుండా పొందిన విద్యార్థుల విషయముమాత్రమే విచారించబడును. నిమ్న తరగతులు, కొండజాతుల అభ్యర్థుల విషయములో యిట్టి పరిమితి యేమీలేదు. దరఖాస్తు ఫారములు పూర్తిచేసి వాటితోటి అన్ని డాక్యుమెంట్లు జతపరచి అనంతపూర్, కాకినాడలలోని ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశము కోరదలచు విద్యార్థులు ప్రిన్సిపాల్, కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అనంతపూర్‌కు రీజనల్ ఇంజనీరింగ్ కాలేజీ వరంగల్‌నందు ప్రవేశము కోరదలచినవారు స్పెషల్ ఆఫీసర్, రీజనల్ ఇంజనీరింగ్ కాలేజి, వరంగల్‌కు 20-7-1959 లోపు అందునట్లు పంపవలెను.

దరఖాస్తులు పంపుటకు పొడిగించిన ఆఖరుతేది లెక్కలు, భౌతికశాస్త్రము, రసాయనశాస్త్రములతో ఇంటర్ మీడియేట్ ప్యాసయి ఇంజనీరింగ్‌లో 5 సంవత్సరముల ఇంటిగ్రేటెడ్ కోర్సులోని మొదటి సంవత్సరములో ప్రవేశము పొందదలచిన అభ్యర్థులకు మాత్రమే పైన పొడిగించబడిన తేదీ వర్తించును.

డైరెక్టర్,
సాంకేతిక విద్యాశాఖ, ఆంధ్ర ప్రదేశ్, హైద్రాబాద్-దక్కన్.

Edited Printed andpublished by N arotNham Reddy M. A. for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad (A. P.)

గ్రామ వార్తలు

మేడేపల్లి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెసువారి విజయం

ఖమ్మం, జులై 9

కమ్యూనిస్టుల బలమైన కేంద్రంగా భావించబడుతున్న ఖమ్మం తాలూకా మేడేపల్లి గ్రామంలో గతపంచాయితీ యెన్నికల్లో వారికి ఘోరమైన పరాజయంకలిగించింది. గ్రామపంచాయితీ అధ్యక్షులుగా కాంగ్రెస్ అభ్యర్థి, తాలూకా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సామినేని ఉపేంద్రయ్య ఎన్నికైనారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికకు రాకుండా చేయాలని, ఎన్నికల సమయంలో కమ్యూనిస్టులు విశ్వ ప్రయత్నంచేశారు. అయినా చివరికి పరాజయం తప్పలేదనీ, ఇకనైనా వారు అభివృద్ధి కార్యక్రమాలలో హృదయపూర్తిగా సహకరించవలసినదిగా శ్రీ ఉపేంద్రయ్య విజ్ఞప్తిగావించారు.

ఇల్లెందు తాలూకా కాసుదిమళ్ళగ్రామ పంచాయితీ సమితి అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు శనివారం శ్రీ వి. ఆర్. నరసింహారావు సమక్షంలో జరిగి అధ్యక్షులుగా శ్రీ గొగ్గళ్ళబుచ్చయ్య ఉపాధ్యక్షులుగా శ్రీ తోటాగయ్య ఎన్నికైనారు. వీరిరువురూ కాంగ్రెస్ అభ్యర్థులే

పరిగిలో ఉన్నత పాఠశాల

పర్గి, జులై 9

పరిగితాలూకా ఇప్పుడిప్పుడు సర్వవిధముల పురోగమనం సాధించుచున్నది రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణానంతరము మహబూబ్‌నగర్ జిల్లా నుండి పరిగి తిరిగి హైద్రాబాద్ జిల్లాలోకి చేర్చబడింది. అనతి కాలములో ఇక్కడ జాతీయ విస్తరణ సేవా కేంద్రముగూడ ఏర్పడబోవుచున్నది. గడచిన రెండేళ్లనుండి స్థానిక మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శ్రీ ఎం-ఏ సిద్దిఖి బి-ఎ-బి-ఇ-డి గారి అవిరళకృషివల్ల హైస్కూలుగా రూపొందినది. స్థానిక ప్రముఖులనదగిన శ్రీ లక్ష్మీకాంతరావు మున్సిపల్ చైర్‌మన్, శ్రీ అహమ్మద్ షరీఫ్ ప్లీడర్ మరియు శ్రీ సిద్ధాంతి గారలు చేయూతనిచ్చి కార్యము విజయవంతమగుటకు తోడ్పడిరి. పాఠశాల ఆహ్వానాన్ని పురస్కరించుకొని స్థానిక తాసిల్దార్ సతీమణి 11వ తరగతికి ప్రారంభోత్సవము గావించిరి.

ఏ. సి. సి. కార్మిక శిబిరం

అనంతపురం, జులై 9

ఏ.సి.సి. కార్మిక, సాంఘిక సేవా శిబిరం ఒకటి అనంతపురం జిల్లా అలురుకొనలో జూలై 20 నుంచి 29వ తేదీ వరకు నిర్వహింపబడుతుంది. అలురుకొన నుంచి శ్రీ కొనరంగనాథ స్వామి దేవాలయం వరకు మూడు మైళ్ళపొడుగున ఒకరోడ్డును ఈశిబిరం వారు నిర్మిస్తారు.

డాక్టర్ రాధాకృష్ణన్

హోనులూలూ, జులై 9

భారత ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ నాలుగు రోజుల మకాంకై మనిలానుండి ఇక్కడికి వచ్చారు.

ఆర్. టి. సి. స్టాఫ్ మరియు వర్కర్సు యూనియన్

పోటీ సంఘము కాదని శ్రీ ఎస్. పూర్ణ చంద్రరావు ప్రభృతుల వివరణ

హైదరాబాద్, జులై 9

శ్రీ పూర్ణ చంద్రరావు ఎం. పి. జాన్, ఎం. ఎ. రహమాన్, నీలారామమూర్తి, కె. ఎస్. ఆర్. చారి తదితరులు ఒక సంయుక్త ప్రకటనలో ఈ దిగువ విధంగా తెల్పుచున్నారు.-

ఆర్. టి సి స్టాఫ్ వర్కర్సు యూనియన్‌ను పోటీ సంఘము అని ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్‌లోని ఒక వర్గం చేయు అసత్యమైన ప్రచారాన్ని అరికట్టుటకై మా పాలసీని మరొక్కమారు విశదీకరించుచున్నాం.

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్‌లోని వ్యతిరేకవర్గం తాము చేసిన చెడుపనులకు సమాధానము నిచ్చుటకు ధైర్యములేక, సెంట్రల్ కౌన్సిల్‌లో నున్న బలంతో అసంబద్ధమైనపద్ధతులను అవలంబించినది

కొంత మంది ఆఫీసు బేరర్లతో చేతులుకలిపి పనిచేయు ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్‌లో అధికారం హస్తగతం చేసుకున్న శక్తులను వారి పద్ధతులను బట్టబయలుచేసి, నిజమైన ప్రతిపక్షమును నిర్మించిన స్వతంత్ర భావము కలిగిన స్టేడ్ యూనియన్ నాయకులను ఆర్. టి. సి. స్టాఫ్ అండ్ వర్కర్సు యూనియన్ (ఐ. ఎన్. టి. యు. సి. అనుబంధసంస్థ) తనలో ఐక్యంచేసుకొన్నది.

బలహీనమైన అణగిఉండు స్వభావము గల్గిన ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ నాయకత్వమునకు మా యూనియన్ కార్మికులు గలిగిన ప్రతిపక్షము అని తెలుపుచున్నాము. కాబట్టి "పోటీ సంఘము" అని దీనికిరంగుపేయజూచుటసరికాదు.

మా నిజాయితీని ఋజువుపరచుకొనుటకై సిద్ధముగా వున్నాము. సమూనాకు సుహృద్భావంతో శ్రీ ఎ. రాములు, శ్రీ ఎం. ఎల్. అంజయ్య, వై. వి. రావు, వారి యూనియన్‌లో నున్నటువంటి వ్యతిరేక వర్గంనుంచి బయటకు రాగలిగి యీ క్రింది కార్యక్రమమునకై పనిచేయుటకు అంగీకరించినచో వారికి ఆర్. టి. సి. స్టాఫ్ అండ్ వర్కర్సు యూనియన్‌లో స్థానం కల్పించబడగలదు.

[1] 50% కరువు భత్యమును అసలు జీతముతో కలుపుట! జీతము స్కేళ్ళలోనున్న తారతమ్యములను తీసివేయుట మొదలగు న్యాయమైన కోర్కెలను సాధించుటలో రాజకీయోద్దేశము లేకుండా, అన్ని శక్తుల్ని కూడ గట్టుకొని ప్రయత్నించుట

[2] అక్రమ పద్ధతులకు వ్యతిరేకముగా పోరాడి, లంచగొండితనమును నిర్మూలించుటలో కార్పొరేషన్‌కు చేయూతనిచ్చుట.

[3] సమర్థవంతమైన, బలమైన, అడ్మినిస్ట్రేషను కార్పొరేషన్ అభివృద్ధికి తోడ్పడగలదు. కనుక సక్రమమైన దృక్పథముతో సమర్థవంతమైన అడ్మినిస్ట్రేషనును రూపొందించుటకు అవసరమైన విధానాలను, మార్గములను చూపించుట.

మన పరిశ్రమలో ఒకే యూనియన్ వెలకొల్పుటానికి యివే పరిష్కారమార్గములు,

ఆంధ్ర ప్రదేశ్‌లో జాతీయ రోడ్డు రవాణావిస్తరణ పథకానికి, అడుగడుగున వ్యతిరేకిస్తున్న ప్రయివేటు యజమానుల ఒత్తిడికి లొంగకుండా, ప్రభుత్వము చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు జరపటానికి, జాతీయ రోడ్డు రవాణా శాఖ సక్రమ నిర్వహణానికి ప్రతి వ్యక్తి సహాయపడాలని మాఆశాంత.

సమ్మెజ్వాలలతో కూడుకున్న ఎంప్లాయీస్ యూనియన్ సాధారణ ఎన్నికల తతంగం నిష్పక్షపాతముగా తమ నాయకత్వాన్ని నిలబెట్టుకొనే ఎత్తుగడ తప్ప, సమ్మెను అమలుపరచే ఉద్దేశ్యము కనబడుటలేదు. ఆర్. టి. సి. కార్మికులకు సమ్మె విషయములో స్వయం నిర్ణయాధికారము కల్పించుటమా ఉద్దేశ్యము.

కార్మికుల న్యాయ సమ్మతమైన కోర్కెలను బలపరచుటలోనూ, నిర్మాణాత్మకమైన, ఖచ్చితమైన దృక్పథాన్ని అవలంబించుటలోను ఏనాడూ మేము వెనుకంజవేయము.

కమ్యూనిస్టు కార్యకర్త రాజీనామా

(మా. వి) ఖమ్మం, జులై 9

ఖమ్మం తాలూకా కమలాపురం గ్రామస్థుడు శ్రీ షేఖ్ నాసరుసాహెబ్ కమ్యూనిస్టు పార్టీకి తన సభ్యత్వానికి రాజీనామా యిస్తూ, కాంగ్రెస్ సభ్యత్వాన్ని ఇప్పించవలసినదిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులనుకోరుతూ లేఖ వ్రాశారు.

ఆయన కమ్యూనిస్టు అభ్యర్థిగా గ్రామ పంచాయతీ సంఘానికి ఎలబడి ఎన్నికై ఇప్పుడుగ్రామపంచాయతీ అధ్యక్షులుగాకూడా ఎన్నికైనారు.

శాసనసభ వచ్చేసమావేశం ముందుకు రానున్న బిల్లులు

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గామోదం

హైదరాబాద్, జులై 9

ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గం నేడిక్కడ సమావేశమై జులై 27వ తేదీన ప్రారంభము కాబోయే రాష్ట్ర శాసనసభలో ప్రతిపాదించబడే అనేక బిల్లుల్ని ఆమోదించినది.

అందులో చాలా బిల్లులు ఆంధ్ర తెలంగాణాలలోని ప్రస్తుత చట్టాలనీకరణకు దోహదం చేయును అందులో రెండు అద్దె కంట్రోలుకు, ట్రిబ్యునల్ క్రమశిక్షణ చర్యకు సంబంధించినవి.

పబ్లిక్ గ్రంథాలయాల ముసాయిదా చట్టాన్ని కూడా మంత్రివర్గం ఆమోదించినది. ప్రస్తుతము ఆంధ్ర ప్రాంతంలో అమలులోఉన్న భవనాల రిక్విజిషన్ చట్టాన్ని తెలంగాణకువిస్తరింపజేసే బిల్లు మరొకటి ఆంధ్రలో వలె తెలంగాణాలో డాక్యుమెంట్ వ్రాతగాండ్లకు లైసెన్సులివ్వడానికి ఉద్దేశించిన భారత రిజిస్ట్రేషన్ చట్ట సవరణ బిల్లు కూడా ఉంది.

ఈసారి శాసనసభముందుకు వచ్చే ముఖ్యమైన బిల్లు అధికార వికేంద్రీకరణ పథకం క్రింద జిల్లా పరిషత్తులు పంచాయతీ సమితుల ఏర్పాటుకుఉద్దేశించబడినట్టిది. అబిల్లుప్రస్తుతం ఉభయ శాసనసభల సంయుక్త సెలక్టుకమిటీ పరిశీలనలో ఉంది.

సిలోన్ ఓటింగ్‌లో ప్రభుత్వపక్ష విజయం

కోలంబో, జూలై 9

పాలకమండ్రమ పక్షంనుండికొందరు చీలిపోయిన తరువాత ప్రభుత్వంపై ప్రతిపాదించబడిన కొలి విశ్వాస రాహిత్యతీర్మానంపైజరిగినఓటింగ్‌లో ఐక్య ప్రతిపక్షంపై బండారునాయకే ప్రభుత్వం విజయాన్ని సాధించింది.

101మంది సభ్యులుగల సభలో ప్రభుత్వానికి 60 ఓట్లు, ఐక్యప్రతిపక్షానికి 41 ఓట్లువచ్చినవి. ముగ్గురు ప్రతిపక్షసభ్యులు ఎటూఓటు చేయలేదు మాజీ ప్రధానిసర్ జాన్‌కొటెలే వాలాతోసహా ఐదుగురు సభ్యులు హాజరు కాలేదు.

మెదక్ జిల్లా అభివృద్ధి కృషి

జిల్లాబోర్డుచే రు. 29 వేల ఖర్చు

మెదక్, జులై 9

ప్రజలకు పారిసారకార్యాల్ని కల్పించడానికి మెదక్ జిల్లా బోర్డు 1958-59 సంవత్సరంలో రు. 29,000లను ఖర్చుచేసి ది.

పాల్టు ఇన్స్పెక్టర్ల నియామకానికి రు 4,944 పశుగణాభివృద్ధికి రు. 5,000 టూవెలర్స్ బంగ్లాకు రు 13,000 సంగారెడ్డి పరిశ్రమ వస్తువుల ప్రదర్శనకు రు 4,150 ఖర్చు చేయబడింది

రాకపోకలు

విద్యామంత్రి శ్రీ ఎస్. బి. వి. పట్టాభిరామారావు 15వతేదీ ప్రాతిబిట్రగూటకు బయలుదేరు తారు. కావలి, ఒంగోలు, గిద్దలూరు, ఎమ్మిగనూరు, కర్నూలులలో పర్యటించి జూలై 18వ తేదీ ఉదయం హైద్రాబాదు తిరిగివస్తారు.

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు మాజీ ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ అగు శ్రీ ఎం. తిరువేది పవర్-ఇరిగేషన్ సెమినార్‌లో పాల్గొనడానికై 18వ తేదీన హైద్రాబాద్ వస్తారు ఆయన ప్రతిపాదిత శ్రీశైలం ప్రాజెక్టు స్థలాన్ని కూడా దర్శిస్తారు.

హోం మంత్రి శ్రీ ఎం. నర్సింగరావు 12 తేదీ ఉదయం మహబూబ్‌నగర్, కల్లూరూర్, వనపర్తి, నాగర్‌కర్నూలు, కల్వకుర్తి, కాళ్ళకొండ పల్లెలలోపర్యటించటానికి బయలుదేరుతారు. జూలై 16 వ తేదీసాయంత్రం తిరిగి వస్తారు

ఇరాను స్వాతంత్ర్య దినోత్సవం

భారత ప్రతినిధిగా సాదర్ అలీఖాన్ నియామకం

హైద్రాబాద్, జులై 9

బగ్దాద్‌లో జరిగే ఇరాన్ స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొనడానికి భారతప్రభుత్వం ప్రధాని నెహ్రూకు పార్లమెంటరీ కార్యదర్శిగా నున్న శ్రీ సాదర్ అలీఖాన్‌ను నియమించినది. ఇరాన్‌నుండి ఆయన మధ్యప్రాచ్యంలో పర్యటించి అక్టోబరులో భారత దేశానికి తిరిగి వస్తారు.

నెహ్రూతోమాట్లాడిప్రతిపక్షాలతో చర్చలకోసం ప్రయత్నిస్తాను

శ్రీ నంబూద్రిపాద్ ప్రకటన

తామురాజీనామాకు సిద్ధమేగానిఇవేకారణాలపై కాంగ్రెసుమంత్రివర్గాలు రాజీనామాచేస్తాయాఅని శ్రీ డాంగే, శ్రీ అజయఘోష్‌ల ప్రశ్న

న్యూఢిల్లీ, జులై 9

కేరళలో ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితి నుండి పరిష్కార మార్గం వెదికే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలను కలియగట్టి మంతనాలకు పూనుకొనేట్లు చేసే నిమిత్తం తాను శనివారంనాడు సిమ్లాలో ప్రధాన మంత్రిని కలిసే సందర్భంగా ప్రయత్నిస్తానని నేడు కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రి పాద్ ఒక ప్రకటనలో చెప్పారు.

ఈవిషయమై తనకేమి ప్రతిపాదనలులేవనీ ప్రధాని సూచించిన పద్ధతులపై ఏదైనా చేయగలది ఉన్నదా అని ఆలోచిస్తానని శ్రీనంబూద్రిపాద్ అన్నారు.

శ్రీ నంబూద్రిపాద్ యీఉదయం ఢిల్లీ చేరారు.

నెహ్రూ ప్రకటనలపై శ్రీ అజయఘోష్ విమర్శ

త్రివేండ్రం, జులై 9: భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ నేడొక ప్రకటన చేస్తూ నెహ్రూ ప్రకటనలు కేరళలో కల్లోలానికి అళాంకికి పని చేసే శక్తులకు తోడ్పాటు నిస్తున్నాయన్నారు. రాష్ట్రపతి పాలన అమలపరమయ్యే స్థితి తెచ్చేందుకై జోరుగా ప్రచారం సాగుతున్నదనీ కేరళ ఉద్యమం వెనుక ఉన్న ఉద్దేశం అదే అయినట్లయితే ఆ విషయం స్పష్టంగా చెప్పాలనీ ఆయన అన్నారు. కేరళ ఉద్యమాన్ని విరమించాలని కాంగ్రెసువారినిరోధించాలనీ కమ్యూనిస్టు మంత్రివర్గం రాజీనామా ఇవ్వాలన్న ధోరణిని నెహ్రూ బలపరచినందు కాయన విచారం వెల్లడించారు.

కేరళ ప్రభుత్వం గత రెండేళ్ళుగా వ్యావసాయిక సంబంధాలబిల్లు, ఋణ విమోచనచట్టం, విద్యాచట్టం, పంచాయత్ జిల్లా కౌన్సిళ్ళ బిల్లు ఇవన్నీ తెచ్చింది. పరిశీలనంతా ప్రజాస్వామ్యాన్ని నాశనంచేయడమా లేక ప్రజాస్వామ్యాన్ని దోహదపరచుకొని చేసిన చర్యలా ఆలోచించకుండా ప్రధాని రిమార్కులు చేశారని శ్రీ అజయఘోష్ ఆరోపించారు కేంద్రప్రభుత్వం యిప్పటి స్థితిలో చూపినంత నిగ్రహాన్ని ఏ కాంగ్రెసు ప్రభుత్వమైనా చూపగలిగిందేమో దేదర్శనం చూపితే తాను సంతోషించగలనన్నారు.

రాజీ సమాలోచనలకు ఇప్పటికైనా కేరళ ప్రభుత్వం సిద్ధమేనని శ్రీ అజయఘోష్ అన్నారు.

కాంగ్రెసువారే ఉద్యమ ప్రోత్సాహకులు

పాలఘాట్, జులై 9: కేరళ పి. డబ్ల్యు. డి. మంత్రి డా॥ ఎ.ఆర్. మీనన్ ఇక్కడొక ఇంటర్వ్యూలో కాంగ్రెసువారన్నిచెప్పినా కేరళ ఉద్యమాన్ని ఉద్ధృతపరచడంలో కాంగ్రెసుపెద్దలే పనిచేస్తున్నమాట నిజమన్నారు. మంత్రివర్గం శాసనసభలో ఓడిపోతే తప్ప రాజ్యాంగ విరుద్ధంగా కేంద్రం జోక్యం కలిగించుకొనే వీలులేదని ఆయన అభిప్రాయం వెల్లడించారు

పాఠశాలల మేనేజిమెంట్లకు ఇస్తున్న గ్రాంట్లనుండి చాలామందిలాభాలు పొందుతూ వచ్చారు. ఇప్పుడాలాభాలు పోతాయనీ, టీచర్లకు నేరుగా జీతాలు ప్రభుత్వమేఇస్తే తమవాటాలు పోతాయనీ స్వార్థంతోవిద్యాచట్టాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తన ప్రకటనలో అన్నారు.

ప్రజాస్వామ్యంలో సమానత్వం చూపాలని నెహ్రూకు డాంగే అభ్యర్థన

కలకత్తా, జులై 9: నెహ్రూ తదితర కాంగ్రెసు ప్రముఖులు ప్రజాస్వామ్యంలో ప్రథమ సిద్ధాంతమైన సమానత్వాన్ని పాటించాలని అభ్యర్థనచేస్తూ కమ్యూనిస్టునాయకుడు శ్రీ ఎస్. ఏ. డాంగే బహిరంగా కేరళకమ్యూనిస్టు ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలని కోరుతున్నపక్షంలోఇటువంటిపరిస్థితినే ఇతరచోట్లకూడా ఎదుర్కొడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. అలాఅయితే తాము రాజీనామాకు సిద్ధంగానే ఉన్నామని శ్రీ డాంగే అన్నారు.

ఏనియోజకవర్గంలోగాని శిక్షాతం ఓటర్లు శాసనసభ్యుని రాజీనామాను కోరితే ఆఅభ్యర్థనను విచారించి సబబైతే తిరిగి ఎన్నికపెట్టించేట్లు రాజ్యాంగాన్ని సవరించాలని దిగాకూడా శ్రీ డాంగే సూచించారు.

శ్రీ భూపేష్‌గుప్త అధ్యక్షతన జరిగినయీసమావేశానికి పద్నాలుగు రకు పుర్రుహాజరయినారు.

నగర వార్తలు

రాష్ట్ర పరిసారశాఖ 1959 మే నెలలో రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కేంద్రాలలో 40 కొత్త కమ్యూనిటీ రేడియో సెట్లను నెలకొల్పింది. ఇది విశాఖపట్నం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ఖమ్మం, కరీంనగర్, హైదరాబాదు, నెల్లూరు, మహబూబ్‌నగర్, నిజామాబాదు, కడప జిల్లాలలో నెలకొల్పబడినవి.

... ...

హైదరాబాద్ సాధారణ లమ్మకం పన్ను చట్టం 6 వ విభాగం కొన్ని సరుకులపై నిర్దేశింపబడిన ఒకే దశలో మాత్రమే పన్ను విధించటానికి అధికారం కల్పిస్తుంది ఇటువంటి సరుకు పై నిర్దేశింపబడినట్టి ఒక్క దశలో తప్ప మిగతా దశలన్నింటిలోను జరుగు బేరసారాలపై ఈ చట్టం క్రింద పన్ను విధింపు మినహాయింపబడుతుంది ఈ మినహాయింపు, యీ చట్టంక్రింద లైసెన్సులు పొందు వర్తకులకు మాత్రమే వర్తింప జేయబడుతుంది. నిర్దేశింపబడిన సరుకులన్యాపారం చేస్తున్న కొందరు వర్తకులు గడిచిన కొన్ని సంవత్సరాలనుంచీ లైసెన్సులు తీసుకోనట్టు ప్రభుత్వ దృష్టికి తేబడింది. ఒక వేళ వారు యీ కాలములో జరిపిన పూర్తి బేర సారాలకు రూపాయికి 3 న. పై: ల చొప్పున గల సాధారణ రేటులో ఇప్పుడుపన్ను చెల్లించవలసి వస్తే వారుచాలా ఇబ్బందులకు గురి కావల్సి వస్తుంది. కనుక ఇటువంటివారు చెల్లించవలసిన పన్ను లేకపోగా వారు ఇబ్బందులకు గురి కాకుండ వుండటానికి వారు జరిపిన బేరసారాలలో 1/4 శాతంకు ప్రభుత్వం తగ్గించింది

... .

గండిపేటనుండి శంకరంపల్లి పోవురోడ్డును మెటలింగ్ చేయడానికై 2.25 లక్షల అంచనాను గవర్నర్ ఆమోదించారు.

....

రాజశ్రీ సాహిత్య కళాపీఠం రాజేశ్వర గ్రంథాలయాల ఆధ్వర్యాన కాళిదాస జయంత్యుత్సవము 12 జులై ఆదివారం సాయింత్రం 6 గంటలకు సికింద్రాబాదులోని శ్రీ బూరుగు మహాదేవు ప్రెస్టిజ్ హాలులో శ్రీ బి. రామలింగశాస్త్రి (సంస్కృత లెక్చరర్ ఉస్మానియా విశ్వవిద్యాలయము) అధ్యక్షతన జరుగుతుంది. శ్రీ దాశారథి, శ్రీ నారాయణరెడ్డి, డాక్టర్ బి. రామరాజు, శ్రీ పరాయితం కృష్ణమూర్తి శాస్త్రి ప్రసంగిస్తారు.

మోటార్ కార్, ఇతర చరాస్తి వేలం

భారత ప్రభుత్వ పునరావాస శాఖ ఉత్తర్వుననుసరించి మోడరన్ గవర్నమెంటు ఆక్షనీర్స్ వారిద్వారా మంచి పరిస్థితిలో ఉన్న ఒకఛాప్లర్ కార్-మోడల్ 1956మరియుసోఫాసెట్లు,కుర్చీలు పడకలు మొదలైనవి 12-7-59 ఉదయము 10 గం. ముంతాజ్ మాన్షన్స్‌వద్ద వేలం వేయబడును. వివరాలకు కాంటిక్ ఆస్టి కస్టోడియన్ (ఫోన్ 8107), లేదా మోడరన్ ఆక్షనీర్స్ (ఫోన్ 5897) వారిని సంప్రదించబడింది.

అబ్కారీ సూపరింటెండెంట్ కార్యాలయం,
నిజామాబాదు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

ప్రకటన

1958- 0- (18 9 ఫసలీ) వ. సంవత్సరానికి యీజిల్లా అబ్కారీ వేలములు, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో 24-7-59 తేది నుంచి 27-7-59 తేది వరకు జరుగగలవు. వేలములో పాల్గొనదలిచిన వారు నిజామాబాదు అబ్కారీ సూపరింటెండెంటు కార్యాలయంనుంచి అవసరమైన వివరాలు పొందవచ్చు.

(సం)
అబ్కారీ సూపరింటెండెంటు,
నిజామాబాదు.

అద్భుతమయిన 8 వ సంయుక్త వారము
నవశక్తి ఫిలిమ్స్ వారి

మాయింటి మహాలక్ష్మి

తా॥ జమున, గుమ్మడి, గిరిజ, రమణారెడ్డి, హరనాథ్.

సాగర్ & చిత్రా
హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-15. 6-15 మరియు 9-30-
మరియు సూర్యదేవర - వరంగల్
సవయగరిలిజ్.

(Nima)

నేటి రాత్రి నేటి రాత్రి

చలనచిత్రరంగములో ఉత్తమస్థాయి నందుకున్న అత్యుత్తమ హాస్యనటులు, జానీవాకర్ & టానీవాకర్, నటించిన అత్యద్భుత హాస్యరస వినోదచిత్రము

నిషాత్ ఫిలిమ్స్

జరబచ్‌కే

తా॥ సంజా, జానీవాకర్, సురేష్, టానీవాకర్, ఎస్. ఎ. అన్సారీ, షమ్మి, అన్వర్, హెలెన్.

దర్శకత్వం: ఎస్. ఎ. అన్సారి. సంగీతం: నౌషాద్.

దీపక్ మహల్ & ప్యారడైజ్
హైద్రాబాద్. (పర్ కండిషన్సు) సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారములు. 3 ఆటలు: 3-30 6-30. 9-30 గం॥

(NIMA) శ్రీ బాలాజీ పిక్చర్సు విడుదల.